Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

జగన్నాథశాస్త్రి, తంగిరాల

విజయ ప్రతిజ్ఞ

కాకినాడ, 1928

Record no. 481

Jagannāthaśāstri, Taṅgirāla

Vijaya pratijña

Kākināḍa, 1928

Record no. 481

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

జగన్నాథశాస్త్రి, తంగిరాల.

విజయ ప్రతిజ్ఞ / తంగిరాల జగన్నాథశాస్త్రిచే రచియింపఁబడినది ; సంపాదకులు దివాకర్ల వేంకటావధాని.- 1. కూర్పు.- కాకినాడ : కాకినాడ ముద్రాక్షరశాల, 1928.

4, 105 p. :port. ;19 cm.

Record no. 481

Jagannāthaśāstri, Taṅgirāla.

Vijaya pratijña / Taṅgirāla Jagannāthaśāstricē raciyimpam̐baḍinadi ; sampādakulu Divākarla Vēṅkaṭāvadhāni.- 1. kūrpu.- Kākināḍa : Kākināḍa Mudrākṣaraśāla, 1928.

4, 105 p. :port. ;19 cm.

Record no. 481

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB **Date filming began:**

సారస్వత నికేతనము
వేటపాలెం.

పుస్తకము పేరు విజయప్రతిజ్ఞ
గ్రంథకర్త శ్రీగిరాల జగన్నాథశాస్త్రి
పుస్తకము సంఖ్య 4137

రాజారామ మోహనరాయ్ లైబ్రరీఫౌండేషన్
వారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది.

రామ బైండింగు వర్క్సు, రెడ్డిగారి మేడవద్ద చీరాల.

6/20
తె.సా. 211

4137

4137

కాత్యాయనీ గ్రంథమాల,
ద్వితీయపుష్పము.

తంగిరాల జగన్నాథశాస్త్రి,
దివాకర్ల వేంకటావధాని,
సంపాదకులు

శ్రీమత్కుర దేవతాయైనమః

4137

విజయప్రతిజ్ఞ.

10,105

ఇది

తంగిరాల జగన్నాథశాస్త్రిచే
రచియింపఁబడినది.

మొదటికూర్పు 1,000 కాపీలు.

Saraswa... Acc. No.

కాకినాడముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1928

సర్వస్వామ్యసంకలితము

చందాదారులకు రు. 0-10-0 ఇతరులకు రు. 0-12-0.



తంగిరాల జగన్నాథశాస్త్రి.

ఉపోద్ఘాతము.

పాఠకమహాశయులారా !

ఈనాటకమున భారతమందలిగాథ ద్రోణపర్వములో నభిమన్యుని పద్మవ్యూహప్రవేశము మొదలు సైంధవసంహారమువఱకును బ్రస్తావింపఁబడినది. ఇందలికథ భారతమును బట్టియుఁ, గొంత బ్రహ్మశ్రీ శతావధానులు తిరుపతి వేంకటేశ్వరులుచే రచింపఁబడిన "పాండవ విజయము" నుబట్టియుఁ, గొంత కల్పితముగను రచింపఁబడినది. ఈకల్పితమైనను నాటకానుగుణ్యమునకే గాని భారతవ్యతిరేకము కాదు. సుప్రసిద్ధకవులును, శతావధానులు నగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరులు మొదలగువారిచే రచియింపఁబడిన భారతనాటకము లనేకము లుండినను నాకు భారతముపైఁ గలయభిమానమునకుఁ దోడస్మన్మిత్రుల ప్రోత్సాహ మీనాటకరచనకున న్నుఁ బ్రేరేచుటచే, నీసాహసమునకుఁ బూని 1921 సం॥రమున మద్గురుపుత్త్రులగు చిరంజీవి దివాకర్ల వేంకటావధాని సలహా ననుసరించి రచించితిని, కాని "శ్రేయాంసిబహువిఘ్నాని" యను నార్యవచనము ననుసరించి కారణాంతరములచే నింతవఱకును ముద్రించుభాగ్య మలవడినది కాదు. నే నీగ్రంథ మూలము స్థాపించుటకు ముందు నాపితృవ్యపుత్త్రులగు బ్రహ్మశ్రీ తంగిరాల వేంకటసూర్యనారాయణ బి. ఏ., బి.

గారు దీని ముద్రణమువిషయమై యత్నించిరి. కాని, ముందుగా నేదేని భగవత్పరమగు గ్రంథము నొకదానిని ముద్రింపించినతరువాత నిది ముద్రింపింప నెంచి "కాత్యాయనీస్తోత్ర" మనుపేరుతో కొన్నిపద్యములను ముద్రింపించితిని. అంత నొకగ్రంథమాలను స్థాపింప నుత్సహించి, "కాత్యాయనీ గ్రంథమాల" స్థాపించి బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁబడిన "దేవీభాగవతము సప్తమస్కంధము" ప్రథమపుష్పముగాను, ఇప్పు డీపొత్తమును ద్వితీయపుష్పముగాను ముద్రింపించితిని. నారచన కిదియే ప్రథమప్రయత్న మగుటచే నిం దనేకలోపము లుండవచ్చును.

"మ. చదువన్ లేదొకశాస్త్రమేని గురులన్ సద్భక్తి నర్చించి నీ
పదయుగ్మంబు భజింప లేదు జననీ! బాల్యంబునందుండి దు
ర్మదులం గూడి జరింతు నిందనుక నేమం బేమియున్ లేక నీ
సదయాంతఃకరణమ్మునందనుపుమో సావిత్రి! కాత్యాయనీ!"

అని మున్నె లిఖించియుంటిని. ఇట్టి నాయీరచనయందలి దోషములను బండితలోకము మన్నించి, తెలియఁబఱచినచో ముందుముద్రణమున సవరించుకొందు నని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విధేయుఁడు,
తంగిరాల జగన్నాథశాస్త్రి.

ప్రోత్సాహకులు.

1 బ్రహ్మశ్రీ తంగిరాల వేంకటసూర్యనారాయణగారు.
బి. ఎ. బి, యి, లోకల్ ఫండు అసిస్టెంటు
ఇంజనీయరు, నర్సాపురం.

2 ,, తంగిరాల వేంకటసుబ్బయ్యగారు.
పోలీసు సబ్ యినస్పెక్టరు జయపురం

3 ,, గుళ్ళపల్లి సోమయాజులుగారు
గరల్సు స్కూల్ హెడ్ మాష్టరు భద్రాచలం

4 ,, చిలుకూరి నరసింహారావుగారు
బి ఎ. బి. యి. డి. కాకినాడ.

5 ,, నోరి సత్యనారాయణగారు కాకినాడ
మహారాజపోషకులు.

6 మ॥రా॥శ్రీ॥ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు
పంతులుగారు. ఆంధ్రపత్రికాధిపతి చెన్నపురి.
రాజపోషకులు.

7 బ్రహ్మశ్రీ దేవరకొండ రామనాథంగారు మండపాక

8 ,, యర్రమిల్లి నారాయణమూర్తిగారు
బి. ఎ. బి. యల్. వకీలు నర్సాపురం

9 మ॥రా॥శ్రీ॥ బి. యస్. నారాయణగారు. కాకినాడ.

10 ,, పి. వెంకట్రామన్నగారు కాకినాడ.

11 ,, జి. శ్రీనివాసరావుగారు తహశ్శిల్ దారు
చోడవరం

12 ,, పి. హనుమంతరావుగారు సబ్ వోవరుశీయరు
పి. డబ్లియు. డి. ఉండి

13 ,, పి. వెంకటస్వామినాయుడు గారు కంట్రాక్టరు
పాలకొల్లు.

పోషకులు.

14 బ్రహ్మశ్రీ సి. వై. సోమరాజులుగారు.
బి. ఎ. బి. యల్. వకీలు నర్సాపురం

15 ,, మురుకుట్ల సుబ్బారాయుడు గారు.
బి. ఎ. ప్లీడరు భీమవరం.

16 ,, మేడూరి లక్ష్మీపతిగారు. మండపాక

17 ,, మేడూరి సూర్యవర్ధనంగారు మండపాక.

18 మ॥రా॥శ్రీ॥ తాడిమేటి వీర్రాజుగారు మండపాక

అభిమానులు.

19 బ్రహ్మశ్రీ దేవరకొండ పాపయ్యశాస్త్రుర్లుగారు మండపాక

20 ,, జోశ్యుల రామచంద్రరావుగారు.

21 ,, జయంతి దీక్షుతులుగారు. కాకినాడ.

22 ,, మురవర లక్ష్మీనరసప్పగారు. డిప్యూటీ కలక్టరు
భద్రాచలం

23 శ్రీమాన్ సాతులూరి నరశింహాచార్యులుగారు మండపాక

24 మ॥రా॥శ్రీ॥ గుత్తా వెంకయ్యచౌదరిగారు ఏలూరు

ఇందలిపాత్రములు.

ప్రథమాంకము

నటి, సూత్రధారుడు
సైంధవుడు
సూతుడు
భీముడు
సాత్యకి
నకులుడు
సహదేవుడు
యుయుత్సుడు

ద్వితీయాంకము.

ధర్మరాజు
యుయుత్సుడు
ద్రౌపది
శ్రీకృష్ణుడు
అర్జునుడు
సైంధవుడు
సుయోధనుడు
కర్ణుడు
కృపుడు
అశ్వత్థామ
శకుని
సేవకుడు

తృతీయాంకము

ధర్మరాజు
భీముడు
సేవకుడు
శ్రీకృష్ణుడు
సాత్యకి
అర్జునుడు
ద్రోణుడు
సుయోధనుడు

చతుర్థాంకము

శ్రీకృష్ణుడు
అర్జునుడు
సుయోధనుడు
చిత్రవర్ణుడు
విచిత్రరథుడు

పంచమాంకము.

శ్రీకృష్ణుడు
అర్జునుడు
సాత్యకి
కర్ణుడు
అశ్వత్థామ

శ్రీమత్పరదేవతాయైనమః.

విజయప్రతిజ్ఞ.

ప్రథమాంకము.

నాంది.

చ. ఎవనికృపావశమ్మున, నుమేశునగంబునఁ గేగఁజాలి, యా
భవునియనుగ్రహమ్ముఁ గని, పాశుపతమ్ము గ్రహించి, సిం
ధుభూ, ధవుఁ దెగటార్పఁజాలెనొ పృథాతనయుం డలశౌరి
రుక్మిణీ, ధవుఁ డనురాగ మూనుచు సతంబును మీకు నొ
సంగు సంపదల్.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించుచు]

సూత్ర—ఇప్పటికిగదా నాపూర్వపుణ్యము ఫలించినది. సకలకలావిదులును సారజ్ఞులు నగు నీసభ్యులయెదుటఁ జిరపరిచితమగు మన్నాట్యవిద్యఁ బ్రదర్శింప నదను కలిగినది (తెరవంకఁ దిరిగి) ప్రేయసీ! ఇటు రమ్ము.

నటి—(ప్రవేశించి) ఆర్యపుత్రా! ఇదె వచ్చితి. ఏమి యాజ్ఞ?

సూత్ర—ప్రేయసీ! ఈసభాసదులు "భారతకథకు సంబంధించిననూతననాటక మెద్దియేని బ్రదర్శింపుఁ" డని యా

నతిచ్చిరి. వారియాజ్ఞ కనుగుణ మగునాటక మెద్దియో నాకు స్ఫురింపక నిన్నుఁ బిలువనంపితిని.

నటి—ఆర్యపుత్రా! దాని కింతసందియ మేల? మీరొనరించిన నాందినిబట్టియే గ్రహింపనగును.

సూత్ర—(యోజించి) విజయప్రతిజ్ఞయా?

నటి—ఔనౌను.

సూత్ర—విజయప్రతిజ్ఞను నూతనముగా రచించినవా రెవ్వరు?

నటి—ఆర్యా! శ్రీతిరుపతి వేంకటేశ్వరుల నెఱుఁగుదురా?

సూత్ర—ఆఁ; ఎఱుఁగ కేమి?

చ. సరసకవిక్షితీంద్రులు, యశస్కరదివ్యవధానతంత్రభా
స్వరులు, మదాత్తదుష్కవిగజవ్రజసింహము, లాంధ్రరా
ష్ట్రభూ, వరవరమౌళిరత్నచయబంధురహృద్గమకాంతిపుం
జభా, సురపదు, లార్యసమ్మతులు, సూరివరేణ్యులు నే
నెఱుంగనే?

వారేనా కృతికర్తలు?

నటి—కృతికర్త వారిశిష్యపరమాణువు.

సూత్ర—(మరల యోజించి) అవునవును. జ్ఞప్తికివచ్చినది.

తే. గీ. తంగిరాలజగన్నాథుతనయుఁ డగుచుఁ
దనరు సుబ్బావధానికృతసుకృతవర
ఫలము, లక్ష్మమాంబాగర్భవార్ధిచంద్రుఁ
డైనయట్టిజగన్నాథుఁ డనెడుసుకవి.

నటి—అట్లయిన నాటకానుగుణ్యం బగుశరదృతువుం గూర్చి కొంచెము కీర్తించెదను.

ఉ. మ్రోసె జయధ్వనుల్, భటసమూహము లెల్లెడ నిండియుం
డె బాణాసిగదాప్రహారముల నాజిని సద్భటులెల్ల జీవము
ల్బాసి తొలంగుచుండిరి దివంబున కత్యనురక్తి నీశ్వరా
శాసితసైంధవారవము సాఁగెడు మిత్తి నెఱుంగ కక్కటా!

[తెరలో]

అరరే! ఎవ్వ రాయశ్లీలమ్ము లాడువారు? ఈశ్వరునిచే శాసింపఁబడిన సైంధవునకు మృత్యువు ప్రాప్తించుటన నెట్టిది?

సూత్ర—(చెవియొగ్గి విని) ప్రేయసీ! పశుపతిచే వరమ్ము గ్రహించి తద్బలమాత్రగర్వితుఁడై, పాండవుల నరికట్టం జనుదెంచు సింధుభూపతి, నీవచనమ్ములకుఁ గినిసి యిటకుం జనుదెంచుచున్న ట్లున్నవాఁడు. మన మాతనియగ్రమ్మున నిలుచుట తగదు. రమ్ము పోవుదము. (నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

[పిదప సారథిద్వితీయుఁడై సైంధవుఁడు ప్రవేశించును]

సైంధ—అరరే! ఎవ్వ రాయశ్లీలమ్ము లాడువారు? ఈశ్వరునిచే శాసింపఁబడిన సైంధవునకు మృత్యువు ప్రాప్తించుటన నెట్టిది? (దిక్కులుపరికించి యెవ్వరింగానక) దురాత్ములు నోటికివచ్చినట్లు వదరుటయే కాని నాయగ్రమ్మున

నిలువఁగలరా? పోనిమ్ము! వారలజోలి నాకేల? ఈశ్వ
రవరప్రసాది నగు నాకు ఏరితో నేమి? (సంతోషముతో
నెదుటఁ జూచి) నేఁడు పాండవమధ్యముఁడు రణంబున లేఁ
డుగదా? ప్రళయకాలసంజనితపయోనిధివీచీధరాధరసం
ఘట్టనసమయసముద్భూత మ్మగుకోలాహలమ్ము నతిక్ర
మించుచు రణసంరంభమ్ము మిన్నుముట్టుచున్న దేల? (స్మృ
తినభినయించి) అయ్యాది పద్మవ్యూహముంజించుటకై యరు
దెంచినయభిమన్యుని రథనేమీధ్వానమ్ము కాఁబోలును;
మేఘగంభీరస్వనమ్ము నతిక్రమించుచు రోదసీకుహరమ్మె
ల్ల నిండుచున్నది. నేనును పాండవసైన్యమ్ముఁ జీకాకుప
ఱచి భీమసేనాదుల నరికట్టి మాసుయోధనునకు మేలొ
నఁగూర్చెదను. (చెవియొగ్గి విని) ఏమి? సింధురాజున కె
న్నఁడును లేనిపరాక్రమ మనుచున్నారా? (కోపముతో)
ఔరా! దురాత్ములు సైంధవుఁడు శంభువరప్రసాది యని
యెఱుంగరు కాఁబోలును!

సూతు—దేవా! మహేశ్వరుఁడు మీకు వర మొసంగిన
సందర్భము నా కెఱిఁగింపఁ బ్రార్థించుచున్నాను. దానినె
ఱింగి యుక్తాయుక్తమ్ము లెఱింగి రథికుఁ డెట్లువర్తింపవల
యునో యుపదేశించుట సారథికర్తవ్యము గాన నాకోరిక
ను మన్నింపుఁడు.

సైంధ—సూతుఁడా! నాఁ డరణ్యమ్మున కేఁగి పాండవులచే

నవమానితుండ నగుట యందఱెఱిఁగినదే కదా? అప్పటి
నుండియుఁ బాండవులపైఁ బగఁ దీర్చుకొనఁ గృతనిశ్చ
యుఁడనై పశుపతింగూర్చి తపం బొనర్ప—

సీ. పులికశేయక నొండు మొలఁ దాల్చి మెయినిండ
భస్మరేఖలకాంతి ప్రబలుచుండ
జడలు గట్టినశిరోజములపెన్ముడినుండి
యమృతకిరణుఁడు నాట్యమ్ము సల్ప
ఘనజటామకుటస్థగంగాప్రవాహమ్ము
నఱుతఁ దాల్చినపాము లానుచుండ
జగముల హరియింపఁ జాలుహస్తమ్ముల
శూలపినాకముల్ శోభిలంగ

తే. గీ. మూసినతృతీయలోచనము వహించి
శంభుదేవుండు మ్రోల సాక్షాత్కరించి
వరముఁ గోరుమటన్న నాపాండుసుతుల
సైన్యయుతము జయించినఁ జాలు నంటి.

చ. కరమరుదయ్యె నీతపముఁ గాంచిన సంతసము న్వహించితి
న్నరు నెదిరింపఁగాఁ దగిననాయకుఁ డీజగమందు లేఁడు; త
క్కొరులఁ బృథాకుమారకుల నొక్కదినమ్మున నిల్వరింతువీ
వరుదుగ నంచు నానతిడి యద్రిసుతాధిపుఁ డేగెఁ జెచ్చెరన్.

కావున,

ఉ. యుద్ధమునందుఁ గుట్టికి నూఁత యొసంగఁగ నేఁగుదెంచుఁ గ
రోద్ధతులైన పాండవుల నుక్కడఁగించెద నేఁడు, క్రీడి, యా
యుద్ధవమిత్రుఁ గూడియుఁ గనొక్కెడ యుద్ధము సేయుచుండె స
న్నద్ధము సేయుమా రథము నాకు హితమ్మును గోరి సూ
తుఁడా !

సూతు — దేవా! అనుకూలకాలము చేకుఱిన దని దేవర వారిట్లు తొందరఁ జెందు టుచితమ్ము కాదు. కృష్ణార్జునులు రణరంగమ్మున లేరని సాహసించుచుంటి రభిమన్యుఁడు మాత్రము సామాన్యుఁడా ?

ఉ పాండవసింహమై తనరు పార్థునిపట్టి, మురారియల్లుఁ డా
ఖండలపౌత్రికుండు రిపుఖండనకృత్యయశోవిశాలుఁ డా
భండనపండితుం డతనిఁ బార్థివ గెల్వఁగ నేర వయ్య యో
యుండఁగఁ జూచుకొమ్మసువు లూరక పర్వుల నెత్తలాథ మే.

సైంధ — పరిపంథులు పద్మవ్యూహమ్ముఁ జొఱకుండ నరికట్టఁ బోవు నాకీవిపరీతార్థకములగు నుపదేశము లొనర్చుచుంటి వేల? నే నాభీమసేనాదియోధుల నరికట్టినయెడల నభిమన్యుఁడు వ్యూహమ్మునఁ జిక్కువడును.

తే. గీ. తన్నుఁ గాపాడఁ గాఁ దగు తగినయోధు
లెవ్వరును లేక యభిమన్యుఁ డీల్గు నచటఁ;
గులము నిలుపంగఁ దగుసుతుఁ గోలుపోయి
ప్రాణములు వీడకుందురే పాండుసుతులు.

సూతు — దేవా! అట్లుగా దట్లుకాదు.

తే. గీ. కొమరు నొంటిగఁ జంపిన క్రోధభరము
వలనఁ బార్థుఁడు రణమునఁ జెలఁగి యేమి
సేయునో? సూత యోజింపు సింధురాజ!
తొందరను బొందు టొప్పునే దురమునందు?

సైంధ — (కోపముతో) నీ వనవసరమ్ముగ ప్రసంగముల జోలికిం బోక విహితకృత్యమ్ము నెఱవేర్చుకొనుము. సత్వరమ్మ రథం బాయత్తపఱుపుము.

సూతు — (తనలో) ఇప్పు డీమహారా జొక్కమహేశ్వరు వరమ్ముఁ దక్క తక్కిన దేదియు నాలోచింపక మాట్లాడుచున్నాఁడు. కాని నే నేదివచించినను వీనిమది కెక్కునట్లు లేదు. (ప్రకాశముగా) దేవా! రథికహితోపదేశము సారథికిం గర్తవ్యమ్ము గాన నట్లు నుడివితి. ఇదె చని రథమ్మును సత్వరమ్ము గొనివచ్చెద. (నిష్క్రమించును.)

[తెరలో]

మ. పవమానాత్మజుఁ డుగ్రవల్ రణమున న్పార్థాత్మజుం బ్రోవ,
భూ, ధవులం బెక్కురఁ గూలనేసి యిటు పద్మవ్యూహ
ముం జేరి రా, హవరంగమ్మున నిల్వఁ జాల కెటులే నా
పత్తులం బాయ సైం, ధవసాహాయ్యము నాత్మఁ గోరె
ధరణీంద్రవ్రాత ముత్కంఠమై.

సైంధ—(ఆకర్ణించి) ఆహా! ఏమిది? ద్రోణకర్ణాదియోధవరులు వ్యూహమున నుండిరి కదా యని నే నుపేక్ష సేయుచుంటిని. (ఒకవైపుదిరిగి) అదుగో! అచ్చటనే సూతుండరదమ్మున కశ్వమ్ములం బూన్చుచున్నాఁడు. అచ్చటకే పోయి సత్వరమ్ముగ సమరమ్మున కేగెద.

(నిష్క్రమించును.)

యుద్ధభూమి.

[సాత్యకి, భీముఁడు ప్రవేశింతురు.]

భీము—బావా! సాత్యకి! వింటివా సైన్య మెట్లు గగ్గోలు గావించుచున్నదో? (ఎదుటఁ జూచి) ఏమది దుర్యోధనుఁడంత తొట్రుపడుచున్నాఁడు?

సాత్య—సమీరకుమారా! ఏ మట్లాశ్చర్య మందుచుంటివి? ఇంతకుముందా సైన్యము గావించిన యాక్రందన మీవు వినలేదా?

మ. పవమానాత్మజుఁడున్......(అనుపద్యముం జదువును.)

భీము—అవునవును. కుమారపరాక్రమఝంఝామారుతమ్మునెదుట నీకురుసైన్యమ్ము గడ్డిపఱకయుం గాదు.

సాత్య—మహారథశ్రేష్ఠులారా! త్వరగా నడువుఁడు.

చ. కెలఁకుల యోధులన్ గెడపి, క్రీడివిధమ్మున మొగ్గరమ్ము
లోపలకుఁ జనెన్ గుమారుఁ డలవానికి సాయముఁ బోవ

నొప్ప, భూతలపతి యర్జునాత్మజుని దాఁకి రణం బొనరిం
పఁబోలు మీ, రలు వెనువెంట నేగిన ధరావరుఁ డీల్గఁ
డె యొక్కపెట్టునన్.

ఆలస్య మొనరింపక కుమారుఁ డొనర్చినదారివెంబడి మొగ్గరమ్ములోనికిం బోవుదము రండు. (పరిక్రమింతురు.)

[నకులసహదేవులు ప్రవేశింతురు.]

నకు—సహదేవా!

ఉ. పంతముఁబట్టి పార్థు నెడఁబాపి, రణమ్మున ధర్మరాజు వి
క్రాంతి యడంచి పట్టి తనరాజున కర్పణఁ జేయ ద్రో
ణుఁడే, పంతముఁ బట్టి వ్యూహమును బన్నెను, వాసవ
పౌత్రుఁ డేచి స, ర్వాంతము సేయఁగాఁదొడఁగె నర్జున
పుత్త్రు నెదుర్ప నేరి కా.

మనముకూడ పద్మవ్యూహమునఁ గుమారునిం గలియఁబోవు భీమసేనాదులఁ జేరఁబోవుదము. రమ్ము.

సహ—(కేలిపాఱఁజూచి) అన్నా! సంగర మెంతఘోరముగా నున్నదో చూచితివా?

ఉ. తేరు లనేకముల్ విఱిగెఁ దేజముఁ బాసె హయమ్ము
లేన్గులా, హారవముల్ సెలంగె, ననయమ్మును నెత్తురు
పెద్దకాల్వలై, పాఱఁదొడంగె, సారథులు ప్రాణము వా
సిరి, కేతనమ్ములున్, ధారుణిఁ గూలె, భూవిభుఁడు దర్ప
ము వీడను సేన భీతిలెన్.

అన్నా! పావనియుఁ, గృష్ణానుజుండును, తక్కుంగల దృష్టద్యుమ్నాదియోధులును మొగ్గరమ్ముఁ జొఱఁబోవుచున్నారు. వారలను గలియుదము రమ్ము. (పరిక్రమింతురు.)

భీము—(వెనుకకుఁ దిరిగి, ఆశ్చర్యముతో) తమ్ములారా! ఇట్లొనర్చితి రేమి?

ఉ. అన్నను బట్టియీయ గురుఁ డాకురురాజునకు బాస నిచ్చి
తాఁ, బన్నను మొగ్గరమ్ము వెసఁ బార్థునిఁ బంపిరి వేఱు
చోటి క, న్నన్న! యిదేమి చోద్యము? యమాత్మజు నొం
టరిఁ జేయఁ జెల్లునే, క్రన్నన నేగి యయ్యనఘుఁ గావఁగ
నుండుఁడు మీరు సన్నిధన్.

సహ—అన్నా! ధర్మజానుమతిం జనుదెంచినవారము కాని నీయాజ్ఞ నుల్లంఘించి మహారాజు నొంటిగ విడచినవారము కాము.

భీము—కుఱ్ఱవాఁ డొంటిగ నేగుచుండెను గదా యని చింతించి మనసు మనసున లేక పొమ్మన్నంతమాత్రమున మహారాజును వీడఁజెల్లునా? సాత్యకీదృష్టద్యుమ్నాదియోధులతోఁగూడ నున్న సౌభద్రున కేమియు భయము లేదని విన్నవించి యక్కడనే యుండుఁడు. పొండు.

నకు—అన్నా! నీయాజ్ఞానుసార మాధర్మనందనునికడ నుండ నమ్మహాత్ముఁడు పాంచాలీసదనమ్మునకుఁ దన్నుం దోడ్కొనిపొమ్మని యానతిచ్చె; మే మట్లాచరించితిమి. మందిరమ్ముఁ బ్రవేశించినతోడనె మహారాజు మా కిట్లానతిచ్చె.

భీము—తమ్ముఁడా! ఎట్లు?

నకు—మ. కదనంబందున శత్రుసేన లన్యవంగాఁ జేయు పా
ర్థాత్మజున్, మన మొప్పంగని, వానితో సరిగ నామూ
ర్ఘ్రాణనిపాలను, ర్మదముం దొంచి మదీయతాపము వడిన్
మాన్పంగఁ బూనుండు, యీ, సదనంబందు వసించు నా
విషయమై సందేహ మేలా మదిన్?

అని యాజ్ఞాపింపఁ దదీయపదమ్ముల కెఱఁగి వారియాశీర్వాదమ్ము గ్రహించి వచ్చితిమి.

భీము—తమ్ములారా! అన్నగారు పాంచాలీనివాసముఁ జేరిరని చెప్పినంతనే మదీయంబగు కొందలమ్ము డిందుపడినది.

సాత్య—పాండునందనులారా! కుమారుండు మొగ్గరమ్ములోఁ బ్రవేశించినాఁడు. కౌరవులావ్యూహముఖద్వారమ్మున కరుదెంచిరేని, మఱల నేరీతి భేదింపవలయునో మన మెఱుంగము. అట్టియెడఁ జిక్కులు సంభవించును. కాన శుష్కమనసమాచారమ్ములతోఁ గాలము వృథసేయక కర్తవ్యమునకుం గడంగుఁడు.

భీము—సాత్యకీ! కాలహరణ మొనర్చిన మోహరమునఁ జేర నశక్య మనియా? అటులఁ జూతము. (ఎదుటఁజూచి)

కౌరవయోధు లెవరి ప్రాణంబులు వారు గాచుకొన వద్దో
సలకుం బాలుచున్నారు. అదియునుంగాక,

శా. శైనేయుండవు నీవు, మాద్రిసుతధృష్టద్యుమ్నులున్ ద్రౌ
పదీ, సూనుల్ నేను శిఖండి యుండ, విశిఖస్తోమమ్ములో
క్కమ్మెడిన్, మేనన్ గ్రుచ్చి సుయోధనాదుల బలోన్మే
షమ్ము వారించి, యీ, సేనన్ ద్రోచి రయమ్ము మొగ్గ
రమునన్ జేరంగ జంకేటికిన్?

కావున మన కా మొగ్గరముఁ బ్రవేశింపరా దనుజంకు వీడుము.

(పరిక్రమింతురు.)

సైంధ—(ప్రవేశించి) ఓరోరి వాచాటులారా!

మ. అలుక న్నాఁడు వనమ్మునందు, నను మీ రన్నట్టిదుర్వా
క్యముల్, సలుపన్ రానియగౌరవమ్ములును యస్త్రజ్వా
లలం బోలి, ని, శ్చలతన్ మిమ్ములఁ జంపు టెన్నఁ డను కాం
క్ష న్నే విలోకింపఁగాఁ, గలిగెన్ మీకును నాకు నేఁ డిచ
ట సంగ్రామమ్ము దైవాజ్ఞచే.

నాఁటిచర్యలను జ్ఞప్తికిఁ దెచ్చుకొని నాతో రణమ్మునకుం
గడంగుఁడు.

సహ—ఓరీ! పాండవదాసా! గృహస్థాశ్రమమునం దుండియు
బ్రహ్మచర్యాశ్రమమునందలి కోర్కె తీరక, నీ కట్టియభి
ప్రాయమ్ముఁ దీర్చువా రెవ్వరును లేక, బావలమైన మ
మ్మడిగినచో హేళన మొనరించెద మనుశంక మనమ్మునఁ

బీక్షింప దుర్మార్గతకుం జొచ్చిన నిన్ను, వధించుటకుమారు,
ధర్మజాజ్ఞచే నీయభిప్రాయ మిట్టి దని గ్రహించి వడుగు
పెండ్లికొడుకు నొనర్చి, సర్వసాధారణముగు బ్రహ్మచారు
లట్లుగాక, గృహస్థాశ్రమమం దుండి, బ్రహ్మచర్యాశ్రమ
ము స్వీకరించినమహానుభావుండవు గనుక దేశదేశమ్ముల
"భవతి భిక్షాం దేహి" యనుటకు మాఱు "పాండవదా
సుఁడ" నని చెప్పుకొని జీవింపు మని పంపితిమి. నాఁడు
మే మొనర్చినయుపకార మపకారముగాఁ దలంచి, మా
బలపరాక్రమాదు లెఱింగినవాఁడ వయ్యు, మహాపౌరుష
వంతునింబలెఁ బ్రగల్భములఁ బలుకంజొచ్చితివి. నేఁడు
నిన్ను వధించి క్రమప్రకారము నీగృహస్థాశ్రమము నీ కిప్పిం
ప నెంచి, రంభాసంభోగమునిమిత్త ముత్తరలోకమున
కనుపనుంటిమి. కావునఁ గాలహరణం బొనర్పక రమ్ము.

సైంధ—ఓరీ! కనిష్ఠపాండవా! నాఁడు న న్నొంటరిం జేసి
మీరంద ఱేకీభవించి యట్లొనర్చిరి. కాని, నేఁడు ద్రోణ
శల్య కర్ణ బాహ్లీకాదులును, మహేశ్వరువరంబును గలుగ
నట్లొనర్పఁ దరమా?

మ. హరియుం బార్థుఁడు లేరు నేఁడు రణమం, దాచార్యుఁ
డీరీతి మో, హరముం బన్నెను సైంధవుం డిచట బాహాశ
క్తిన్మాఁ దాఁకె, నం, గరము స్పోడి కుటీరమందు నిలువం

గానయ్యె భీతిని యుధిష్ఠిరుఁ డాపద్ధురమారుఁ డోఁటిఁ
జనె, నిస్సీ! యేల యీ లాపముల్?

భీమ — కౌరవస్యాలకుఁడవని, దుస్సలమొగమ్మున్ జూచి మా యన్న క్షమింప నూరకున్నందులకుఁ గదా యీరీతిఁ బలుక నారంభించితివి?

సాత్య — ఓరీ! సింధురాజ!

ఉ. నీతలఁ గిట్టి దట్టి దని నేర్పుఁగ నేటికి నేఁడు మాకు?
నా, ధాత లిఖించె మున్న ప్రమదంబున నీతలఁ గిట్టి దం
చు నా, వ్రాఁతనుబట్టియే మనుపరాభవ మబ్బెను, దానిఁ
బట్టియే, యీతెఱి నిన్నుఁ బట్టి వధియింపఁగఁ బూనిరి
పాండునందనుల్.

రమ్ము. నీమద మడంచెదము. (అందఱు నిష్క్రమింతురు.)

సైంధ — (ప్రవేశించి) ఓరోరి కౌంతేయులారా! ధీరుల మను పేరుతో నధీరులరై, కండకావరమ్మునఁ గన్నుఁగానక పరబల స్వబల విశేషత వీడి, కయ్యమునకుఁ గాలుద్రువ్వినందులకుఁ దగిన ఫల మనుభవించితిరి. ఇంకముం దనుభవింప నుండిరి.

శా. ఔరా! దుర్మతులార! ధీరజనుఁ డుగ్రాకారతన్ సైన్యసం
హారప్రక్రియకుం గడంగఁ దగు, హాహారావముల్ సేసి, మీ
ధీరత్వమ్మును మంటఁ గల్పి, మది భీతిం జెంది, జన్యమ్మున
న్బారం జెల్లునె? నవ్వులాట! యరిభూపవ్రాత మీక్షించినన్

ఓరోరి! భీమ నకుల సహదేవ సాత్యకి దృష్టద్యుమ్నాది పాండవయోధులారా! బీరమ్ము లాడి యాడి, నే ననర్గళప్రసారమ్ము లగు శరాసారమ్ముల నిగుడింపఁ, గరిరథహాటకభటావయవఖండమ్ములును, వివిధాస్త్రశస్త్రసంచయమ్ములును, భూభాగమ్మునం దొఱంగ, నిదివఱకుఁ బల్కిన ప్రగల్భమ్ముల వీటిఁబుచ్చి తపఃప్రభావుండు సైంధవుం డని యిప్పటికిం గుర్తెఱింగి సంగరభూమి వీడి పరుగిడఁ జొచ్చితిరా? మీ రిపు డెట కేగెదరో కనుఁగొనెదఁ గాక!

(నిష్క్రమించును.)

యుయుత్సుఁడు — (ప్రవేశించి) బలే సౌభద్రా! రౌద్రరసోల్లసితమూర్తివై మహావనముం దహించు దవానలమ్ము చందమ్మునఁ, గౌరవవాహినిఁ గలగుండువడఁ జేయుచుంటివి కదా? (తెరవంకఁ జూచి) విఱిగిన శతాంగంబులును విచ్చిన మొగ్గరమ్ము నవలోకించి, దుర్యోధనుండు శోకవ్యాకులితచిత్తుండై కోపాటోపమ్మున సంగరోన్ముఖుండై గడంగంబోలు! కాకున్న శత్రుసైన్యమ్ము లావంకఁ బెల్లురేగనేల? (వినుట నభినయించి) ద్రోణాచార్యుం డద్దియో కర్ణాదియోధుల కాజ్ఞాపించుచున్నాఁడు.

[తెరలో]

ఓ కర్ణశల్యబాహ్లికాదికౌరవయోధులారా! కిరీటికుమారుఁడు కౌరవనాథుం బాఁకుచుండ నూరకుంటి రేల? అభిమన్యుం

డు పసివాఁడని యుపేక్షించుచుండిరా? వేగంబ చని దు
ర్యోధనుని గాపాడుఁడు.

యు:యు—(తనలో) అయ్యో! వీరందఱేకమై సుయోధన రక్షణకుం గడంగిరే! ఏమి కానున్నదియో కదా? (తేఱి పాఱఁజూచి) ఆహా! అభిమన్యునిపౌరుషము! అట వియచ్చరులుసైతము, నిశ్చేష్టులై యెట్లు చూచుచున్నారో! కుమారుం దాఁకఁబోవు గురు కృప కర్ణ శల్య బాహ్లిక వృషసేన గురుపుత్రు లొక్కుమ్మడి, నందఱ నన్నివిశిఖమ్ముల నొంచి, యాశీవిషమ్ము లగునమ్ముల నశ్మకుం జదిపి, పరిపంథియోధవరుల మేనులు నెత్తుటం జొత్తిల్లం జేసి, కర్ణునిపై కేగి, ‘నిలు నిలు’ మని ధిక్కరించి, యాఁకలింగొని మత్తగజమ్ముపై దూఁకు సింగఁపుఁగొదమ చందమ్మున మీఁదఁ బడుచున్నాఁడు. ఈకర్ణునకు వినాశకాలము దాపరించినది.

చ. అనిశము శాత్రవాళి నుఱుమాడుకుమారున కించుకంత
యు, ర్జునుఁడును లొచ్చు, సంగరవసుంధర నుండిన శూల
పాణియున్, వినుతమహాస్త్రసంతతికి వెన్నును జూపక
పోఁడు, సూతనందనుఁ డన నెంత? యాతనిమదమ్ము న
డంగు నొకింత వేచినన్.

అయారే! రణమునఁ గిరీటిం జెనకఁగలవాఁడు తానొక్కరుఁడే యని ప్రగల్భములువల్కినకర్ణుఁ డభిమన్యునిబారిఁబడి

లజ్జావిహీనుఁడై పాఱందొడఁగె. (విని) కుమారుఁ డెవ్వ యోవీరోక్తుల నగ్గడించుచున్నాఁడు.

[తెరలో]

చ. నిలు నిలు కర్ణ! యోకృపుఁడ! నీ విట భీతిఁగనంగ నేల సా
బల! రణభూమి వీడకుము బాహ్లిక! యేమి సుయోధనా!
మహా, త్ములయిన పాండుపుత్రకుల మూర్ఖత మాయదు
రోదరమ్మునన్, గలఁచి చలమ్ముఁ బెంచినయఘుం బిట
జ్ఞప్తికి వచ్చుచుండెనే?

యు:యు—ఆహా! ఏమి కుమారునిచాకచక్యము. కర్ణుఁ డాందోళన మంది రణభూమి వీడి పరుగిడినయనంతరమ్ము శల్యుం డెదుర్కొన నెక్కింతన నొప్పించి, మూర్ఛఁబుచ్చు, కుమారు నెదుర్కొన నీదెసనుండి యెవ్వరో చనుదెంచుచున్నారు. (నిరూపించి) ఓహో! శల్యానుజుఁడు కాఁబోలు! వీనికిం దగినప్రాయశ్చిత్తము జరుగును. (మరలఁ బరికించి) అయ్యో! అయ్యో! శల్యానుజుని తల డొల్లఁజేసిన కుమారుని ద్రోణాదియోధవరు లొక్కసాఱిగా నెదుర్కొనుచున్నారు. (పెదవివిఱచి) మన మేటిఁగనిరథికులా యేమి? ఇదివఱ కెదుర్కొని యేమొనర్చిరి? (చక్కఁగాఁబరికించి) వీరందఱుఁ బలాయనమంత్రముఁ బఠింపుచుండిరి. కాదు. కాదు. ఆయోధవరులను వారించి దుశ్శాసనుం డనికిఁ గడంగినట్లున్నది.

[తెరలో]

మ. భయముం జెందక నిల్వు మీవు రణభూభాగమ్మునం దస్త్ర
సం, చయముం దాల్చి నిమేషమాత్రమున నీశౌర్యమ్ము
ధైర్యమ్ము నీ, నియతిన్ స్థైర్యముఁ గూడ నేనొకఁడనే నీర
మ్ముపా ల్సేతు, దు, ర్ణయపూర్ణాత్మక రమ్ము కాలుపురిఁ
జేరంబోదు వాక్కింతలో.

యుయు—ఈసురాత్ముని కర్ణునాత్మజుఁ డేమిచెప్పునో ?

[తెరలో]

చ. జనకుఁడు వాయునందనుఁడు సంగరమందున నిన్నుఁ గూ
ల్చి వెచ్చనిభ నదీయశోణితము సంబరమొప్పఁగఁ ద్రావు
వాఁడనం, చును బ్రతినం బొనర్చె నలసుండ! నిన్నుఁ గడ
తేలుపన్, బలా, యన మొనరింపు మాజిని మదాశుగ
ముల్ కడుతీవ్రముల్ సుమా !

యుయు—నిజము. కుమారా ! నిజము. ఓరీ ! దుర్మతీ ! దు
శ్శాసనా !

ఉ. సూతతనూభవుం డిటులె శూరుఁడనంచును బగ్గె లాడి, క
్ఖ్యాతిశయంబు నంది, సమరంబున నొచ్చెఁ దదీయబాణని
ఘాతముచేత, నీవు నటు కారులు పేలఁగఁ జొచ్చినావురా
పాతకి! నీ వతండు సహపాఠకు లౌదురు భీరు లౌటచే.

చ. కురుధరణీవిభుండు రణకోవిదురీతిఁ గుమారుమీఁదికిన్
దరలి రణంబు సేయఁగ నుదగ్రత రాఁగఁ దలంచె, నంత న

గ్గురుఁడును గర్ణశల్యులును గోవిదులౌ గురుపుత్రకౌశలే
శ్వరులును రాజరాజునకు సాయము వచ్చిరి మధ్య నడ్డమై.

లేనియెడల మీ రీపాటికి ధర్మజునొద్దకుఁ బాలీయుమని ప్రార్థిం
ప వచ్చెడివారలే. ఓరీ ! మూఢదుశ్శాసనా ! నీవా కు
మారు నెదిరించెడువాఁడవు ? (వెనుకకుఁ దిరిగి) ఏమిది?
యీవంక సైన్యమ్ము లిట్లల్లకల్లోల మగుచున్నవి. (కల
యఁజూచి) కుమారునియస్త్రపరంపరచే మూర్ఛిల్లిన
దుశ్శాసనుని రథమ్ముపై నిడుకొని పోవుసూతుం గాంచి
కాఁబోలు, తనతమ్మునియవస్థం గాంచి, కురునాథుం డేమి
యో తనయోధవరుల కాజ్ఞాపించుచున్నాఁడు.

[తెరలో]

ఉ. తమ్ముని దుస్ససేను బెడిద మ్మగు నారసముల్ గణింప కు
గ్రమ్మగు బాణము ల్వఱపి, గ్రక్కున వక్షముఁ జించి, జ
త్రుడే, శమ్మును నుగ్గుచేసెను భుజంగముఁ రీతిగ నర్జునాత్మజుం
డెవ్వఁడునైన వాని వధియింపుఁడు వైరులు తల్లడిల్లఁగన్.

యుయు—దుర్యోధనునాజ్ఞఁ గొని కర్ణుఁ డెదుర్కొని డస్సె.
అతనితమ్ముఁడును గుమారు నెదుర్కొని రథిక హయ
సారథులపైఁ బలుపుబాణమ్ముల నొక్కొక్కబాణమ్మునఁ
దుత్తునియలు గావించె. మరలఁ గౌరవసైన్య మంతయుఁ
గుమారుం దాఁకి విముఖమైనది. (మెప్పుతో) బలే! సౌభ
ద్రా! సమరమునందు గండరగండఁడ వని బిరుదు వహింప

నీవ తగియుంటివి. తనబెడిదంపుటంపర సహింపఁజాలక వెన్నిచ్చి పాఱుకౌరవబలమ్ము నామృగవ్యాధరుద్రుఁడో యన వెన్నంటుచుండె. విచ్ఛినరథవరూథమ్ములును, వినిహతపదాతియూథమ్మును, విస్ఫోటితకపాలమ్మును, విదళితమత్తమాతంగమ్ము నై, భూతబేతాళకలకలమ్మున కాకరమ్మై, విజృంభించు ఫేరవ, కాక, కంకాదిసమూహమ్ములచే నిండి రణరంగ మెంతభీతిఁ గొల్పుచున్నదో! ప్రళయకాలరుద్రుఁడో యన నెయ్యెడఁ జూచినఁ దానయై వీరవిహారమ్ము సల్పునభిమన్యుకుమారుం దాఁకుట కొరులెవ్వరును సాహసింపలేకున్నారు. వృషసేనుఁడు కాఁబోలుఁ గుమారుం దాఁకుచున్నాఁడు.

[తెరలో]

ఉ. కవ్వడిపుత్త్ర! సంగరముఖమ్మున నిల్చిననిన్నుఁ బట్టి నే
నెవ్విధిచేతనైన వధియింపఁగఁ జాలనె? నాదుతండ్రిమేన్
నొవ్వఁగఁజేసి బీరములు నోరికివచ్చినయట్లు ప్రేలు నీ
క్రొవ్వడఁగింపకున్నయెడఁ గ్రూరుఁడ! లోకము లాఁగనేర్చునే?

యుయు— ఓరీ! వృషసేనా! నీతండ్రియట్టివీరుఁడే యీకుమారునెదుట ముమ్మాఱు పలాయన మంద నీ వెంతరా?

మ. బలమా సున్న, వయోబలమ్ముఁ గనఁగా బాలుండ వీరీతిగా
బలవంతుల్పలుమందికల్గుసమరంబా చూడఁగాలేదు; నీ

కిలలో నాయువు చెల్లఁబోలు, జనకుం డేరీతిగాఁ బ్రాపెడి
న్గలన నీవ్వరుని వీని గెల్వుమని వీఁకన్ బాఱఁగాఁబోకుమా.

పోరు మెదపక తేరు మఱలించుకొనుటయె లెస్స. (తేఱిపాఱఁ జూచి) ఆహా! ఒకశరమ్మున వృషసేనుం బాఱఁద్రోలి, వసాతిభూపతిం గూల్చి, లేళ్ళగమిం బొదవు బెబ్బులిపిల్ల చందమ్మున నురువడించుచుఁ, గౌరవవాహినిఁ గలగుండు వడఁజేయఁ బాఱిపోవుచున్నభూకాంతులశిరమ్ముల నుండి జాఱిపోయిన రత్నకిరీటమ్ములధగద్ధగలు నేత్రమ్ములకు మిఱుమిట్లుగొలుప, సంగరరంగం బాతయు దారుణప్రదర్శనం బగుచున్నది. తెరలినమూఁకలు కుమారుని మోమెత్తియైనం జూడఁజాలక, యందంద నిలువ నాగుంపులపైఁ గవిసి, సత్యశ్రీవాదిభూపాలలోకమ్మును నాకలోకమ్మున కనిపి, రుక్మరథుఁ బడనేసి, యతనిచెలులపైఁ గవిసి, సంకులసమరమ్ముఁ గావించుచుండెను. (మెప్పుతో) బలే! సౌభద్రా! కన్నులపండువుగా భండన మాచరించుచుంటివి.

[తెరలో]

మ. ఎదిరింపన్ దగుశక్తి లేక గురు నేదేరీతిగా వ్యూహమున్
విదళింప న్వలెనంచు చింతఁ గొని, నిన్వీరుండవం చెంచి, దు
ర్మద మొప్పన్ రణసీమ కంపఁ గనె నీ మా తారతమ్యమ్ముల
న్మదిలో నెంచక ప్రొల్లుమాటలని సామర్థ్యంబుఁ జూపించెదే.

యుయు—ఓహో! ఎవ్వరది? (తేఱిపాఱఁజూచి) దుశ్శాసనసుతుండు కాఁబోలును! లక్షణకుమారుం గూలనేసి, కోసలేంద్రుం జంపి, వానిబంధుమిత్త్రాదుల యేపు మాపి, యశ్మంతకుం జదిపి, శత్రుంజయ, చంద్రకేతు, సువర్చస, సూర్యభానుఁ డాదిగాఁ గలవీరరాజకుమారుల నాకలోకమ్మున కనిపినసౌభద్రునిమీఁది కీవెఱ్ఱిదౌశ్శాసని యేల గడంగవలయు? వాని కాయువు మూఁడియుండఁబోలు! (రెండవవైపుఁ జూచి యాతురములో) ఏమిది? ఈసేన మహాయోధవరు లగు ద్రోణ కర్ణ శల్య దుశ్శాసన సుయోధ నాశ్వత్థామాదు లేదియో యోజింపుచుండిరి. ఆచార్యుం డుపన్యసింపుచున్నాఁడు. ఇక్కడి కాతని వాక్యమ్ములు స్పష్టముగా వినిపించుట లేదు; కావునఁ గొంత దగ్గఱ కేగి వినియెదఁ గాక.

(నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

విజయప్రతిజ్ఞ.

ద్వితీయాంకము.

[ద్రౌపదీసహితుఁడై ధర్మరాజును, యుయుత్సుఁడును ప్రవేశింతురు.]

ధర్మ—(విచారముతో)

మ. కలనన్ పార్థుఁడు లేకయుండినఁ గడంక న్నన్ను రాజేం
ద్రుముం, గల బంధించెద నంచు ద్రోణుఁడు ప్రతిజ్ఞం
జేయ, నే నాభయా, కలనన్ దప్పాటకై కదా సమర
ముం గావింపఁ బంపించి పుత్త్రులయుం బొందఁగఁ జేసి
నాఁడ దురితాత్ముండన్ మహాక్రూరుఁడన్.

అయ్యో! నే నెంతపాపాత్ముఁడను.

మ. "అని సేయం గలఁ డొక్క బాలుఁ డని మాయ ల్పన్ని
యాపాపవ, ర్తను లేకీ డొనరింప నెంచెదరొ? సంగ్రా
మమ్ము సేయంగ నే, నని లేనప్పుడు వాని బంపఁ దగ
దన్నా!" యంచుఁ బార్థుండు ము, న్ననియెం గాని కుమా
రునిం దుదకు నన్యాయమ్ముపా ల్సేసితిన్.

(నిట్టూర్పుఁ బుచ్చి) సీ! ఎంతసిగ్గుమాలినపని సేసితిని. కులము నిలుపఁ దగుసుతుని సమీపమునకుం బురికొల్పి చంపుకొనుటకంటె, గురు నెదుర్కొని చచ్చుటయో, లేక పరాభవము నొందుటయో యైన బాగుండెడిని.

మ. చతురంభోధిపరీతభూవలయముల్ శాసించు నంచుం బృ
థా, సుతు లీబాలుని నమ్మినార లతఁడే సుక్రక్కంగ
వా రింక నే, గతి యుద్ధం బొనరించువార లయయో!
కాంక్షల్ వృథా యయ్యె; మేం మతిపాపాత్ముల మెట్లు
దక్కు సుతుఁ డీశా! యింతదౌర్భాగ్యమే ?

లేకున్న నర్జునుఁ డింటికిఁ జనుదెంచి, "అన్నా! అభిమన్యుఁ డెల్లపుడును నేను గృహమ్మునకుం జనుదెంచునప్పటికి—

చ. తనసగుమోమునందమమృతాంశునిదీధితుల న్హసింపఁగా,
ననువగు బాహువల్లరుల నాదృతి కంఠముఁ జుట్టి, నేఁడు
పో, రునెడ విశేషము ల్గనఁగ రోయుదు" నం చనుచుండు
వాఁడు, యేఁ డని యడుగంగఁ బార్థునకు హా! మృతి నే
నిఁక నెట్లు తెల్పెదన్ ?

అయ్యో! తండ్రీ! నీయందైనను మృత్యుదేవతకు దయ లేక పోయెను గదా!

యుయు—అన్నా! ఏల యింతవెఱ్ఱి? ఎవ్వరికైనను దయ కలుగునే కాని మృత్యువునకు దయ యెక్కడిది? రత్నఖచితసింహాసనం బధిష్ఠించురాజాధిరాజును, కష్టపడి,

కాయకసరు లేఱుకొని పొలము దున్నుకొనుకర్షకుఁడును, నిరాహారియై ముక్కుమూసికొని కాననగుహాంతరములఁ దపం బాచరించుకొనుయతీంద్రుఁడును, నిరంతరప్రాపంచికసుఖాస్వాదుఁ డగుకాముకుఁడును, ప్రపంచమే తనకుటుంబముగ నెంచి వారలసుఖదుఃఖమ్ములు తనవిగ భావించులోకహితుఁడును, కాకివలె స్వార్థపరుఁడై స్వోదరపూరణం బొనరించుకొనునేకాకియుఁ గూడ, మృత్యువునకన్నుల కొక్కటియే. భగవత్తేజమ్మున జన్మించినశ్రీరామామలకే మృత్యువు తప్పనియప్పుడు, మనమూ తప్పించుకొనఁగలవారము? అదియునుంగాక—

మ. కరవాలమ్మును జేతఁ బూని, యధిక్కారమ్ముఁ గావిం
చుకే, సరిచందమ్మున వైరిపక్షగతులౌ భూపాలురం జం
పుటో, కరమర్థిన్ రణరంగమందుఁ బడి స్వర్గం బందుటో,
కాక భూ, వరు లాసించెదరయ్యా! అన్యఫలముల్ వం
తం గనం బాడియే ?

ఐనను రణరంగమ్మునఁ బడి యెంతమంది రాజకుమారులు చావలేదు! వారలవలెనే యుద్ధరంగమ్మునం బడినసుకుమారునికై యింత వగవఁ దగునా ?

ద్రౌప—నాయనా! యుయుత్సుఁడా! అందఱు రాజకుమారులు నభిమన్యునకు సాటివచ్చెదరా? హరికి మేనల్లుఁడు; వాసవిసింహాసన మధిష్ఠించిన కిరీటికొడుకు; అసాధా

రణధనుర్విద్యాధురీణుఁడు; పాండవకులాంకూరము— (విచారముతో) అయ్యో! సౌభద్రా! ఎన్నఁడును నీతల్లి నొకరీతిగను, నన్నొకరీతిగను జూచి యెఱుఁగవు. తండ్రీ! నీయాకార మెంతమఱపునకుఁ దెచ్చుకొందమన్నను మఱపు రాకున్నది.

యుయు— ఎవరిపుత్త్రు లెవరికి వెగటుగఁ దోఁతురు? తల్లీ! యూఱడిల్లవలయును. గతించినవానికై వగచిన లాభము లేదు.

ద్రౌప— అయ్యో! పుత్త్రకా! గోల యగు విరాటరాజపుత్త్రి నూఱడించువార లెవ్వరు? శశిరేఖ నెవ్వరి కప్పగించితివి? నీకై తనయస్థుల ధారవోసి పుత్త్రశోకమునం గుందుచున్న సుభద్రముఖంబైన నొకసారి చూడఁదలఁచుకొనలేదా? మాయందఱిపై నీ కింతకోప మేల తండ్రీ?

ధర్మ— (విచారముతో) అయ్యో! నిష్కారణముగ నే నేల బ్రదికియుంటిని? ఈయుద్ధం బెందుల కవలంబించితిని? ఇట్టి పుత్త్రు నెందులకై చంపుకొంటిని? హా! దైవమా!

శా. పంతం బొప్పఁగ శత్రుపాలితమహాపాపాత్మ యూపాడు
భూ, కాంతం గోరి మహారణంబునకుఁ గొంకం జేయ కొ
ప్పించు, దు, స్స్వాంతంబుం దగురీతి శిక్ష నొనరింపంగా మ
నంబూనితే, వంతం గూర్పఁగ న్యాయమా? కరుణయా
వంతైన నీ కున్నదే?

యుయు— (తనలో) అయ్యో! వీరి నేమని యూఱడింతును. పాండవకులమ్మును నిలుపఁదగువాఁడనియైన భగవంతుఁడు దయఁ జూపలేదు కదా? సద్ధర్మానువర్తు లగుపాండవుల కీదుఃఖపరంపర యేల? మనస్థైర్యముఁ బరీక్షించుటకై సాధువులకే భగవంతుఁ డాపదలవెంబడి యాపదలను గల్పించుచుండును గాఁబోలు! (ప్రకాశముగా) అన్నా! ధర్మజా! ఊఱడిల్లు మూఱడిల్లుము. ఇదంతయు నాసైంధవచండాలునివలనఁ బ్రాప్తించినది. నాఁడే వానిని మీరు కరుణ జూపింపక చంపిన యీముప్పు రాకయుండును. గతజలసేతుబంధన మేల?

ద్రౌప— యుయుత్సుఁడా! మొదటినుండియు మీయన్నగారికరుణకుం దగినఫల మనుభవించుచునే యున్నాము. (ఆలకించుట నటించి) అదె! కృష్ణార్జునులరాకను. పాంచజన్యదేవదత్తధ్వనులు తెలియఁజేయుచున్నవి. సంశప్తకుల నోడించితి మని యగ్రజుం జూడవచ్చు వాతని కీవార్త యెంత హృదయభేదకముగా నుండునో కదా?

ధర్మరాజు— (తనలో) అయ్యో! కృష్ణార్జునులు లోనికి వచ్చుచున్నవారు. ఛీ! సిగ్గుమాలినప్రాణమా! ఇంకను యీతనువును విడచి పోకుంటి వేల? (ద్వారమునొద్ద కరుదెంచి ప్రకాశముగ) హా! అభిమన్యుఁడా! నీతండ్రితో నీకరా-

క్రమము వినిపించుటకుమారు నీచావా తెలుపఁదగినది?

(మూర్ఛిల్లును.)

[ద్వారమునొద్దఁ గృష్ణార్జునులు ప్రవేశింతురు.]

అర్జు—అయ్యో! కృష్ణా! నీవు చెప్పక దాఁచినను దాఁగినది కాదు కదా! దారిలో నాకు దుర్నిమిత్తమ్ములు గన్పడినది మొదలు నే ననుమానించుచునే యుంటిని. (విచారముతో) హా! అభిమన్యుఁడా!

సీ. మాపుణ్యముల ప్రోవు, మామనోములపంట,
మాప్రేమధామంబు, మాగుమురువు
మాకూరుములదీవి, మాపెన్నిధానమ్ము,
మాసంతసము ప్రాపు, మాదుమూట
మాసుందరాంగుండు, మాగారములకూచి,
మాదుప్రేమసదమ్ము, మాదు చేవ
మాకన్నుఁగవవిందు, మావీరతిలకమ్ము,
మాబల్మి, మాకల్మి, మాధనమ్ము

తే. గీ. మాదురెండవప్రాణమ్ము, మాగుణఖని
మమ్ము విడనాడి దేవలోకమ్ముఁ జేరె;
నెట్లు జీవింతు మింక మే మెవరికొఱకు?
మాలదైవమ్మ! తగునె కుమారుఁ గూల్ప?

సీ. వదనమా యది? కాదు, వరకళాసంయుతం
బంబుజవైరిబింబంబు గాని

కరములా యవి? కావు, కమనీయసామ్రాజ్య
భవనమ్ము నిల్పుస్తంభములు గాని
కన్నులా యవి? కావు, కనుఁగొన నవఫుల్ల
రమణీయపద్మపత్త్రములు గాని
వక్షమా యది? కాదు, వరలక్ష్మి నివసించు
కమనీయ మహా గృహాంగణము గాని

తే. గీ. అవని యనునుదయాచల మందుఁ బొడమి
మించెడుతమఃపథ మతిక్రమించి చనెడు
బాలభానుండ వీవు కన్పడకఁ జనితె?
ఆశ లన్నియుఁ గప్పి దుఃఖాంబుదముల.

అయ్యో! కృష్ణా! మున్నెంతటిపాప మార్జించియుంటినో కదా!

కృష్ణు—అర్జునా! ఏటివెఱ్ఱి యిది? మనపురాకృత మెంతయో యంతయే యగును. దైవముమాత్ర మేమిచేయఁగల్గును? అర్జునా! ఈప్రపంచక మొక నాటకశాల; ఇందలిప్రజలు నటకులు; కొందఱు ముందుగను మఱికొంద ఱాలస్యముగను తెరచాటునకుం బోవుదురు. దీని కింత విచార మేల? ఉన్నంతకాలము ఇది నాభార్య, వీఁడు నాపుత్త్రుఁడు నను విచారము తప్పదు. పోయినవెనుక యెవరికివారే. ఏజన్మముననో ఋణశేష ముండె, నది యంతయు నిప్పుడు తీర్చుకొని పోయెను. ఈజగత్తంతయు మాయాపరికల్పితము.

తే. గీ. జలధితరగలఁ జలియించి కలసి మఱల
సరగ నరిగెడి కాష్ఠసంచయముఁరీతి
మనుజు లెల్లరు సంసృతివనధిమధ్యఁ
బడుచు సంయోగమును గాంచి బాయుచుంద్రు.

అర్జునా! నీవంటిధైర్యవంతుఁ డిట్లు కుందుట తగదు. ధైర్య
మవలంబించి యూఱడిల్లుము.

ధర్మ—(మూర్ఛనుండి లేచును.)

అర్జు—కృష్ణా! నే నెట్లూఱడిల్ల నేర్తును? (ధర్మజుని గాంచి)
అగ్రజా! నేను లేనప్పుడు వానిని యుద్ధమ్మునకుఁ బంప
వద్దని చెప్పలేదా?

ధర్మ—(అర్జునుని సమీపించి కన్నీటితో) నీవాక్యమ్ముల
వీటఁబుచ్చి గురుఁడు పద్మవ్యూహమ్ముఁ బన్నిన నాప్రా
ణమ్ములకై భయంపడి కుమారుని యుద్ధరంగమ్మున కం
పించి చంపుకొనినదురాత్ముఁడను నేను. ఆపాపమ్ము
నకు ఫలమ్ముగా నా యీకంఠము నీకరవాలమునం
దునుముము.

కృష్ణు—ధర్మజా! నీవుఁ మాత్ర మేమిచేయుదువు? వాని కా
యువు మూడినది.

అర్జు—(విచారముతో) అయ్యో! అభిమన్యుఁడా! కలకల
లాడు నీనవ్వుమొగమ్మును, ఆకర్ణాంతములైన నీకన్ను
లును, జానువుల నంటెడికరమ్ములును, విశాలవక్షస్థల

మ్మును, గల నీయంద మ్మంతయు స్మరణీయ మయ్యెనే?
తండ్రీ! (ధర్మజుదిక్కై) అగ్రజా! కుమారుని యుద్ధప్ర
చారము నుంతె తెలియఁబఱుపుము. కుమారుని ముఖప
ద్మముఁ జూచుభాగ్యమ్ము లేకున్నను, పరాక్రమమైన
విని సంతసించెదను.

ధర్మ—నాయనా! చెప్పుటకు నాకు నోరాడదోయి! సూత్ర
ప్రాయమ్ముగా యుయుత్సుఁడు చెప్పినమాటలం బట్టి,
త్రిశూలధారి యగు నీశ్వరుఁడైన నాతని నెదిరింపఁజాలఁ
డని నిర్ణయించుకొంటిని. (యుయుత్సునిదిక్కు మొ
గంబై) యుయుత్సుఁడా! కుమారుని యుద్ధమ్మును గూర్చి
మఱియొకసారి మాకందఱ కెఱింగింపుము.

యుయు—అర్జునా! గురుఁడు ధర్మజునిఁ బట్టుటకై నీ విచట
లేవనియెంచి పద్మవ్యూహమును బన్నె నని నీ వెఱింగినదే
కదా? దాని తెఱం గెఱింగినవాఁడు తా నొక్కండ య
గుటఁ బెదతండ్రిం గావ యుద్ధమ్మునకుం బోయి తమ్మి
మొగ్గరమ్ము నవలీలఁ జించి లోనికిం బ్రవేశించి,

చ. కడలిని ద్రిచ్చు మందరపుకవ్వమురీతిగ శత్రుసైన్యమం
దడరి నృపాలవర్గము యథాయథలై మది తల్లడిల్ల న
ల్గడలకుఁ బాఱుచుండఁగను, కవ్వడి! నీదుసుతుండు వెగ్గలె న్నే
కడఁ గనుఁగొన్న దాన యయి కౌరవవాహిని రూపు
మాపుచుఁ.

సంగరముఖమ్మున నభిమన్యు నెదిరింపఁజాలక చదిసిన శత్రుంజయ లక్షణాదిరాజకుమారులు వేనవేలు. సుయోధనుం డంతఁ గర్ణాదియోధవరులతోఁ గూడి,

ఉ. దృక్కుల కందకే గగనదేశమునందు దివాకరుండు, తా
దిక్కులనిండ స్వీయ మగు తేజము నింపి వెలుంగుభాతి నీ
చక్కనిచుక్క యుద్ధమున సాఁగఁగ నోర్వఁగ లేక యెంత
యున్, మిక్కుటపూ భరమ్మునను మే న్వడఁకన్ గురునొ
ద్దకుఁ జనన్.

చని, గురువర్యా! మీరే యిట్లూరకున్నయెడల మేమెట్లు సహింతుము. ఈయభిమన్యునిబారినుండి తప్పించుకొనుట కుపాయ మ్మొం డెద్దియేని యోజింపవే యనుడు ద్రోణుం డిట్లానతిచ్చెను.

మ. వరుఁ డత్యద్భుతవిక్రముం డతనికన్న న్మిన్న యీబా
లుఁ డీ, ధర నెవ్వా రెదిరింపఁజాల రితనిన్ ధర్మమ్మువో
నాడుచున్, విరథున్ జేసి, ధనుస్సు ద్రుంచునెడ నీవీరుం
డు కూలున్ ధరా, వరులారా! యికనైన మీర లతనిన్
బంధింప యత్నింపుఁడీ.

అర్జు—అయ్యో! కుంభసంభవా!

ఉ. అంకముఁ జేరఁదీసి ప్రియమారఁగ మూర్కొని శీర్షమిం
పుగాఁ, జెంకలఁ బట్టి దువ్వి "కడు చేవ దలిర్చెడుజోదు
వౌదు; మా, నాంకుఁడ! పార్థపుత్త్రుఁడ చిరాయువు గ"

మ్మని యన్నమాట నే, బొంకుగఁ జేసితయ్యో! యెటు
పూర్వపుఁ బ్రేమయు వీడనాడితో?

తరువాతఁ, దరువాత?

యుయు—అంతఁ బాపాత్ము లగుసుయోధనాదులు కుమారుని విరథుని గావించి, విల్లు దునిమిరి. అయినను గుమారుండు ధైర్యమ్ము సెడక, దుశ్శాసనసుతుతో ద్వంద్వయుద్ధమ్మునకుం డీకొని, వానితోఁ గలిసి స్వర్గమ్ముఁ జేరెను.

అర్జు—అయ్యో! కుమారా! ఇంతటి జగదేకప్రతాపుఁడవగు నిన్నుఁ బోఁగొట్టుకొని నేను జీవించుట యెందులకుఁ దండ్రీ! అన్నా! ధర్మనందనా! కుమారు నొంటిగ నేల పంపితిరి? మనభీమసేనాదియోధవరు లెవ్వరును దోడరుగలేదా?

యుయు—అన్నా! మే మెల్లరమునుగూడఁ బోయితిమి కాని, దారిలో మాకందఱ కనివార్యుఁడై సైంధవుఁ డడ్డమై నిలిచె. అందుచే భీమాదులులోనుగాఁగల మే మరిగినలాభము లేకపోయినది.

అర్జు—(కోపముతో) అరే! కృతఘ్నా! సైంధవచండాలా! ఎంతపని జేసితివిరా! నాఁడు వనమ్మున దయఁ జూపినందులకుఁ దగినఫల మనుభవింపఁ జేసితివి. కావున—

చ. ఇనుఁ డపరాద్రి బోకమును పెల్లి వధింతును సింధుభూ
పు న,య్యనిమిషదైత్యకింపురుషులాదిగ నెవ్వరు గావ
నెంచినన్, వినుఁ డిదె నాప్రతిజ్ఞ నలవిద్విషుఁ జంపఁగలేక
పోయినన్, అనలముఁ జొచ్చి ప్రాణముల నయ్యెడఁ బా
సెద గాండివమ్ముతోన్.

కృష్ణు—(తొందరతో) అర్జునా ! ఇంత తొందర చెల్లునా?

శా. నాతోడం దలపోయ కిట్టు లసమానం బౌ ప్రతిజ్ఞన్ రిపు
వ్రాతంబుల్ వినఁ బల్కఁ జెల్లునె? రణప్రాజ్ఞుండ వయ్యు
య్యో! యీభాతి న్వారల నల్పులంచుఁ దలఁతే? భారమ్ము
ద్రోణాదు లెంతో తాత్పర్య మెలర్పఁ బ్రోచు నలసింధు
క్ష్మాధవున్ గూల్పఁగన్.

అర్జు—జనార్దనా ! ఏల యి ట్లధైర్యముం గొల్పెదు?

మ. బలిమిన్ సంగరమందు నిల్చి కనఁగాఁ బ్రాణమ్ముల న్వీడి
భూతలనాథుల్ పలుమంది కూలుదురు, రాధాపుత్త్రశ
ల్యాదిదుర్బలులన్ సైంధవుఁ దున్మనేరనొకో? యోవార్ష్ణే
య! నే నల్గినం, గలరే లోకమునందు డీకొనఁగ నీకారు
ణ్యమే యుండినన్?

కృష్ణు—పార్థ! నీ వట్టిదిట్టవే యనుకొమ్ము. నే నంచుల కన
లేదు. సూర్యాస్తమయము గాకుండఁగనే జయద్రథునిఁ
గూల్చెద నని కదా నీప్రతిజ్ఞ? దానికై దైవసహాయ్య మ
వసరము. పశుపతియస్త్రమ్ము నీ కిప్పట్టున మిక్కిలి యుప

కారి కాఁగలదు. అందువలన, నీవు శుచివై పాశుపతసి
ద్ధికై కృషి చేయవలసియున్నది. రమ్ము పోవుదము. పుత్త్ర
శోకాతుర యగు మా చెల్లెలి నే నూఱడించెదను. ధర్మజా!
నీవు భీమాదుల నూఱడింపఁ బొమ్ము.

(అందఱు నిష్క్రమింతురు.)

వీ థి.

సైంధవుఁడు—(ప్రవేశించి విచారముతో) అక్కటా ! ఇదేటి
ధర్మము ?

ఉ. మానధనుండు కర్ణుఁడును మద్రనృపుండు, గురుండు ద్రౌ
ణియున్, మానవనాథుఁడుంగలుగ మధ్యమపాండవుఁ డల్గి
యేలకో?, యేనొకరుండనే తనకు నగ్గొనరించితినంచు నెం
చి తాఁ, బూనెఁ బ్రతిజ్ఞ నన్నుఁ బొరిఁబుచ్చఁగ, ధర్మము
వీడి క్రుద్ధుఁడై.

కటకటా ! నా కింకెవ్వరు దిక్కు ? అసాధారణధనుర్విద్యా
ప్రవీణుఁ డగు నర్జును నెదుర నిల్చువా రెవ్వరు?

కం. కవ్వడితోడం బోరఁగ
నెవ్వరునున్ లేరు ధరణి; యుదుధరుండే
నొవ్వఁగ, నెవ్వరి కగు నా
కవ్వడితో నెదిరి నిల్చి కయ్యము సేయన్ ?

నే నిప్పు డాచరించవలసిన దేమి? (యోజించి) వనముల కరి
గి కాని, పాండవుల శరణుజొచ్చి కాని ప్రాణరక్షణ మా

చరించుకొనవలయును. (నిట్టూర్పుఁబుచ్చి) అయ్యో! ఏమి నాదౌర్భాగ్యము? అభవదత్తవరమ్ముచే నర్జునునకుం దక్కఁ దక్కిన పాండవుల కనివార్యుఁడ నై, ముందువెనుక లారయక, సూతునిహితోపదేశ మాలింపక, యభిమన్యుని మృతి కే నేల కారకుఁడ నైతిని? సూతుఁ డన రథికుని సేమము కోరువాఁడే కదా? అతఁ డేమనియెను?

తే. గీ. "కొమరు నొంటిగఁ జంపిరఁట గోపభరము
వలనఁ బార్థుండు రణమునఁ జెలఁగి యేమి
సేయునో సుంత యోజింపు సింధురాజ!
తొందరను బొందు టొప్పునే మరమునందు?"

అనియెను గదా? అట్టిహితోపదేశమ్మును ద్రోచిపుచ్చిన నాయట్టివాని కిట్టిచెట్ట గాక యిం కేమిరాఁగలదు? ఈశ్వరవరంబు గల దనుగర్వముచేఁ గన్నుఁగానక, యిట్టిచెట్టఁ దెచ్చుకొంటిని. (ఆకసమువంకఁ జూచి) అయ్యో! పరమేశ్వరుఁడా! నీవు వర మొసఁగి నా కింతముప్పుఁ దెచ్చిపెట్టితివి? (తలవంకించి) పాప మాతఁ డేమి చేయును? గంగాధరుఁడు మిగుల దయాళుఁడు. ఇంతకు నాగ్రహచారము నన్నిట్లు వేఁపుచుండ దైవమును దూరు టనుచితము. (నిట్టూర్పుతో) ఆపాండవులనే శరణుఁ జొచ్చెదఁ గాక! (కొంచెము నడచి) ప్రత్యర్థుల శరణు జొచ్చుట క్షత్రియుల కుచితమా? అంతకన్నఁ జావు మేలు కదా? (ఊరకొని)

కాదు, కాదు. "బ్రదికియుండిన శుభములఁ బడయవచ్చు" ననికదా పెద్దలు చెప్పుదురు. కావునఁ బాండవుల శరణు జొచ్చుటయే కర్తవ్యము. (మరల యోజించి) అర్జునుఁ డేమిప్రతిజ్ఞఁ జేసెను? ఎల్లి సూర్యాస్తమయమునకు నన్నుఁ జంపలేకున్నఁ దాను జచ్చెద ననికదా? అందుచే నే నిప్పుడు శర ణనుటయే తడవుగా వారు నన్నుఁ బట్టి మట్టుపెట్టుదురు. అంతకన్న వనమ్ముల కరిగి యెల్లిసూర్యాస్తమయము వఱకు దాఁగి ప్రాణరక్షణ మొనర్చుకొనుటయే యుక్తము. (కనులుమూసికొని) ఛీ! క్షత్రియుఁడనై జనించి, పౌరుషము వీటిఁబుచ్చి పలాయన మయ్యె నని ప్రజలు హాసింతురేమో? అంతవఱ కేల? మాయావి యగుకృష్ణునిప్రోత్సాహమున నర్జునుఁ డాశుగమ్ము లరణ్యమ్ముననున్న నన్నుఁ గనుఁగొనలేకుండునా? వాఁడు నావెంటనంటిన నేఁ జేయున దేమి? అడవులకరిగినను గార్యము కనుపింపదు. ఇక్కడనేయుండిన ద్రోణకర్ణాదియోధులు నన్ను రక్షించిన రక్షింపఁ గలరు. కావున సుయోధనాదియోధులతో యోజించి వారియాజ్ఞానుసారము వర్తింతుఁ గాక.

(నిష్క్రమించును.)

దుర్యోధనుని గుడారము.

[అంతఁ దెర నెత్తఁగా సుయోధన, కర్ణ, కృపాశ్వత్థామ శకునులు ప్రవేశింతురు.]

సుయో—మిత్రమా! అంగరాజ! పాండవులశిబిరమువంక మహాకలకలముతో సింహనాదమ్ములు వెలువడినవి; కారణ మేమైయుండును?

కర్ణ—రాజా! ఆశ్చర్యముగానే యున్నది. కుమారుని చావునకై విచారింపక యీరీతి సంతోషవిజృంభితు లగుటకు మహత్తరమైన కారణమే యుండవలయును.

శకు—ఒకవేళ సంశప్తకు లాపార్థునిచే హతులైరని కాఁబోలును.

కృపా—అట్లు కాదు. అర్జునుఁడు రణమునుండి వచ్చి కుమారునికై విచారించుచుండె నని వినియుంటిని.

సుయో—ఓరీ! సేవకా!

సేవ—(ప్రవేశించి) ఏమి యాజ్ఞ?

సుయో—నీ వరిగి పాండవులశిబిరమువంక సింహనాదమ్ములు చేయుటకుఁ గత మరసి రమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించి వెంటనే మరలఁ బ్రవేశించి) దేవా! తనకుమారునిమృతి కాజయద్రథుఁడే కారకుఁడని, కిరీటి కోపించి, వానిని రేపు మార్తాండుఁడు గ్రుంకకుండ వధించెదననియు, అట్లు చేయకపోయినయెడల గాండీవమ్ముతోఁ గూడ వహ్నిం బ్రవేశించెద ననియుఁ బ్రతిజ్ఞం బట్టెనఁట! (తెరవంకఁ దిరిగి) అదిగో! సింధురాజేంద్రుఁడు దీనాననముతో నిట్లేతెంచుచున్నాఁడు.

సైంధ—(ప్రవేశించి) బావా! రక్షింపుము. రక్షింపుము.

(సుయోధనుని పాదములపైఁ బడును.)

సుయో—(సైంధవుని లేవనెత్తి) సింధురాజ! ఏల యిట్లధైర్య పడెదవు? కుమారునిమరణము నాలించి దుఃఖాకుల మానసుఁడైన కిరీటివాక్యమ్ముల కింత యులుకఁ జెల్లునా?

సైంధ—బావా! అతనిప్రతిజ్ఞ సర్వసాధారణమైనది కాదు.

చ. అనలసమానగాండివము నందినమాత్రన తల్లడింతు ర
య్యనిమిషదైత్యకింపురుషులాదిగ,భూజను లేమిలెక్కనన్
దునుముఁగఁ బూనె నెల్లి నలతోజమిత్రుఁడు గ్రుంకకుండ నే
వనముల కేగెద న్గలనఁ బార్థు నెదుర్పఁగ నాకు శక్యమే?

సుయో—జయద్రథా! ద్రోణ కర్ణ శల్యాశ్వత్థామాదు లుండ నీ విట్లు వాపోవ నేల? (కర్ణునివైపు తిరిగి) సఖా! అంగరాజ!

మ. తనయుం డీల్గెనటంచు నొవ్వక, మహాదర్పోద్ధతిన్ సైం
ధవుం, దునుమం బూనెఁ గిరీటి, వింటివి కదా? దుర్మార్గుఁ
డేమంచుఁ దా, మనమం దెంచెనో? సంగరమ్మునను నే
మాడ్కిం బ్రవర్తింపఁగాఁ, జనునో? తెల్పుము, సింధుభూ
ధవుని రక్షాతత్పరత్వమ్మునన్.

కర్ణు—సఖా! సవ్యసాచిప్రతినకు మనము సంతసింపఁ దగిన
దియే. ఏమంటివా?

మ. రవి యస్తాద్రికి నేగునప్పటికి నోరాజేంద్ర! నీబావ సైం
ధవుఁ గూల్పంగను, లేక తక్కినయెడన్ దాఁ బ్రాణముల్
బాయఁగా, దివిజాధీశసుతుండు వక్కౌ; మది భీతిం బొందఁ
గా నేల? సైంధవుఁ గూల్పన్ వశ మొక్కొ యొక్కనికి
రాధానందనుం డుండఁగన్?

అదియునుంగాక, నింకొక్కవిశేషమ్ముకూడఁ గల దాకర్ణింపు
ము. పాండవులైదుగురిలో నెవరునసిసినను, దక్కినవా
రందఱును, బ్రాణమ్ములఁ బాయునట్లు వారేర్పాటు చే
సికొనియుండిరి. కావున నింతటితోఁ బాండవులు చచ్చి రని
తలంపుము.

శకు—రాధేయా! పాండవు లట్టిదుర్వారప్రతిజ్ఞాపాశబ
ద్ధులు గాన, మన మీసైంధవు నొక్కఁడ సూర్యాస్తమయ
మువఱకు దాఁచితి మేని—

చ. దురమున సైంధవుం గనక దుఃఖము నంది కిరీటి యీల్గు,నా
మరణముఁ గాంచి చత్తురు యమాత్మజభీములు, మాద్రి
సూను లా, తెరువునఁ బోదు రందఱును దీరుదు రంత
సుయోధనుండు రాజ్యరమ నిరంకుశప్రతిభ సమ్మతి నే
లును సంతసింపుచున్.

కర్ణు—(ఏవముతో) గాంధారరాజ! ఎంతనీచపుంబనికిఁ బూ

రికొల్పితివి? మనయోపినంతవఱకు సింధురాజును గవ్వ
డిబారిఁ బడకుండఁ, గాపాడవలయుం గాని, యిట్లు క్షత్రి
యోచితమ్ముగానికార్యం బాచరింపు మందువా?

తే. గీ. సమరమందున శత్రులఁ జంపుకొండె
శత్రుచేతను దానైనఁ జచ్చుకొండె
క్షత్రియుం డాచరించెడు సమరవిధులు
విప్రులకుఁ జెల్లు నీచెప్పువిధము జేయ.

అశ్వ—(కోపముతో) ఓరీ! సూతపుత్త్రా! ఏమంటివి?

తే. గీ. "సమరమందున శత్రులఁ జంపుకొండె
శత్రుచేతను దానైనఁ జచ్చుకొండె
క్షత్రియుం డాచరించెడు సమరవిధులు
విప్రులకుఁ జెల్లు నీచెప్పువిధము జేయ."

అనియా? మూర్ఖుఁడా! నీచరిత మెవ్వ రెఱుఁగనిది.

సీ. పాంచాలభూపుత్త్రి పరిణయమ్మునఁ బార్థు
డెదిరింపఁగా నీవు బెదరలేదా?
ఘోషయాత్రకుఁ బోవఁ గురుపతిన్ గంధర్వుఁ
డెదిరింపఁగా నీవు బెదరలేదా?
హలపాణితో వియ్య మంద నేగితి మందు
భీమపుత్త్రుఁ డెదుర్ప బెదరలేదా?
ఉత్తరగోగ్రహణోత్సవమ్మునఁ బార్థుఁ
డెదిరింపఁగా నీవు బెదరలేదా?

తే. గీ. భండనమ్మున నీ వొకపండితుఁడవె?
అంతతోఁ గట్టిపెట్టక యధిపుఁ జేరి
భీరు లీవిప్రు లంచును మీఱినంత
క్షత్త్రియుఁడ వౌదువే సూతపుత్త్ర నీవు?

కర్ణ—(కోపముతో) ఓరీ! బ్రాహ్మణాధమా! న న్నధిక్షే
పించెద వేమి? నీవుమాత్ర మాయారణమ్ములఁ బరాజ
య మందలేదా?

అశ్వ—కాని, నీవలె నొకరి నధిక్షేపింప లేదు.

కర్ణ—ఇప్పుడు నే నధిక్షేపించిన దేమి?

అశ్వ—"విప్రులకుఁ జెల్లు నీచెప్పు విధము జేయ" నని బ్రా
హ్మణతిరస్కార మొనర్ప నేల? బ్రాహ్మణప్రసాదమ్మునఁ
గాక నీ వెట్టు లీయంగరాజ్యాధిపత్యము వహించితివి?

కర్ణ—విప్రులు సహజభీరువు లనులోకోక్తి కంటిని గాని మి
మ్మధిక్షేపింపవలయు నని కాదు.

అశ్వ—(ఏకసక్కెముగా) ఆహా! ఏమి వాగాడంబరము? వి
ప్రులు సహజభీరువులును, సూతకులాధముండవు నీవు
సహజశూరుండవు కాఁబోలు! ఓరీ! దుర్మతీ! బ్రాహ్మ
ణులలో నెందఱువీరులు లేరు; క్షత్త్రియులలో నెందఱు
భీరులు లేరు! తారతమ్యవిచక్షణ మొనరింప నీ వెంతటి
వాఁడవు?

సీ. పరశురాముఁ డను బ్రాహ్మణవర్యుండు
పట్టి రాజుల మట్టుపెట్ట లేదొ?
గురుఁడు ద్రోణాచార్యుఁ డరయ విప్రుఁడు గాఁడొ?
స్రుక్కించి రాజుల మ్రొక్కుఁ గొనఁడొ?
అతనిశ్యాలకుఁడు, కృపాచార్యుఁ డాయొజ్జఁ
బోరిలో నెదిరించువారు కలరొ?
శాపచాపాయుధసాధనమ్ములతోడ
విప్రులు విహరింప బెదరలేదొ?

తే. గీ. మాకు నీకును దారతమ్యమ్ము భీష్ముఁ
డేర్పఱుపలేదొ? నీ వది యెంచకుండ
భీరు లని మమ్ము దూషింపఁ గౌరవేంద్రుఁ
జూచి ని న్నూరకుంటి నో సూతపుత్త్ర!

కావున నోరు విప్పక కర్తవ్య మాలోచింపుము; లేదేని రాజున
కపకృతిఁ జేయవలసి వచ్చును.

కర్ణ—ఓరోరి కుంభపాత్రా! ఊరకున్నకొలఁది నోరికివచ్చి
నట్లు వదరుచుంటివి. రాజును జూచి యూరకుంటి వేమి?

ఉ. ఆలముఁ జేయవచ్చినదురాత్ముఁడ వంచు నెఱుంగలేక, భూ
పాలుఁడు నిన్ను నమ్మ, నిటు పల్కుచు నుంటివి; తిన్నయిం
టివా,సాలను లెక్కపెట్టుగతిఁ జాలును చాలును వాగఁబో
కు మీ, వాలునఁ ద్రుంతుఁ బ్రేలినఁ జివాలునఁ జేతులు దో
యిలింపుమా. (అని మీఁద కుఱుకఁబోవును.)

సుయో—(కర్ణుని బట్టుకొనును.)

అశ్వ—(కోపముతోఁ గరవాలము నూడఁబెఱికి) ఓరీ! వృథా బ్రాహ్మణాపహాసీ!

మ. కురురాజుం గని యూరకుండి ననుసంకోచమ్ముఁ బోఁద్రో
లి, సంగరమందుఁ నను మార్కొనం గడఁగునీగర్వమ్ము
సర్వమ్ముఁ, బరిహార మ్మొనరింపకున్న యెడల న్వాక్కూ
రుఁ డంచుఁ భువిఁ, ధరణీదేవులు గేలిసేయుదురు నిందా
పాత్రి! రా రమ్ముఁక.

(కత్తి నెత్తి కర్ణుని నఱుకఁబోవును.)

కృప—(తొందరతో నశ్వత్థామను బట్టుకొని) ఆచార్యనందనా! మీ రిట్లు కలహింపఁదగిన సమయమా యిది?

అశ్వ—మామా! న న్నేల వారించెదవు? విడువుము. విడువుము. దుర్మార్గుం డగు నీసూతకులకళంకుని వధించి లోకము నిష్కంటకముఁ గావించెదను.

కర్ణ—రాజా! సుయోధనా! విడువుము. విడువుము. ఏమి చేయఁగలఁడో చూచెదను.

కృపా—కుమారులారా! కర్ణాశ్వత్థామలారా! రిపులు నవ్వుటతప్ప నిట్టికలహమ్ములవలనఁ బ్రయోజన మేమి?

సైంధ—మహాత్ములారా! మీరు పరస్పరకలహము లుడిగి నన్ను రక్షింపుఁడు.

కృపా—జయద్రథా! ఈవిషయమ్మున నీవు భీతి నొందఁ దగదు. ఆచార్యునితో నాలోచింపక, మనము నిర్ణయింపఁదగుకార్యము లేదు. కావున నట్లొనర్తము.

సుయో—మహాత్మా! మంచియుపదేశ మొసఁగితిరి. సైన్యాధిపత్య మాతఁడు వహించియుండ మన కేమికొఱంత కలదు? వారియొద్ద కరుగుదము రండు.

అశ్వ—ఆహా! ఏమి నీతివాక్యపరంపర? ఏమియాచార్యునిపైఁ గలభక్తి? అందిన జుట్టును నందకున్నఁ గాళ్లను బట్టుకొను నీయంతవానికే నెందును గనలేదు. బ్రాహ్మణనిందం జేయు దురాత్ము నదల్పలేక యూరకొని, యిప్పు డవసరసమయ మగుటచే నాచార్యునితో నాలోచనయా? ఆచార్యులే మొనర్పం గలరు? వారు విప్రులు, భీరులు. ఈ కర్ణుఁ డన్నిట సమర్థుఁడు. శూరుఁడు. నీ నమ్మినబంటు. సింధురాజును రక్షింప వలంతి. ఆచార్యునాలోచన మీతఁడు సాఁగనిచ్చునా? సాఁగనిచ్చిన నీవు సాఁగింతువా? ఏల వృథాయత్నము? కర్ణునితో యోజించి సంగరమ్మునఁ జచ్చుటయో, వనమ్ములకుఁ బాఱుటయో నిశ్చయించుకొనుఁడు. ఇం దాచార్యులతో యోజింపవలసినది లేదు. ఉన్నను నేను రాను.

సుయో—తమ్ముఁడా! ఆచార్యనందనా! తమ్ముఁ బోలును

హాత్ములే యిట్లు సెలవిచ్చిన నే నేమొనర్తును? కరుణించి గురునంతికమునకు రమ్ము.

అశ్వ—(తలపంకించి) నేఁ బ్రాతఃకృత్యముల నిర్వర్తింప నేగ ద. మీరు పోయి రండు.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

విజయప్రతిజ్ఞ.

తృతీయాంకము.

ధర్మరాజు గుడారము.

[ధర్మరాజును, భీముఁడును బ్రవేశింతురు.]

ధర్మ—తమ్ముఁడా! భీమసేన!

ఉ. భానుఁడు గ్రుంకకుండ మనపార్థుఁడు సైంధవుఁ గూల్చె నం
చుఁ దాఁ, బూనె, జనార్దనుం డతనిపూన్కికి మెచ్చి
బహూకరించె, నెం, తేనియు సంశయాంబునిధి నీఁదుచు
నుంటి న దెట్లటంచుఁ గ, ర్మానుభవంబుఁ దాఁటఁగలయా
తఁడు లేఁడు జగత్త్రయమ్మునన్.

అయినను,

మ. వనజాక్షుండు కలండు ప్రోవఁ గలనన్ బార్థుండు బల్దిట్ట
యం, చును ధైర్యమ్మును బొందుచుంటి, ననిలో శూర
త్వమున్ జూపి సిం, ధునృపాలుం గడతేర్ప సాయపడు
యోధుల్ నీవునుం గూడి, యు, ద్ధనువాక్యమ్ము లమో
ఘముల్ గనఁగ సంచుల్ గీర్తిఁ దెప్పింతురే.

భీము—అన్నా! ధర్మనందనా! పద్మవ్యూహమ్మునఁ బసిబాలు నొంటిఁ జేసి వీరుల మని విఱ్ఱవీఁగు మహాయోధు లందఱేకమై గెడపిరి. ఇప్పు డర్జునుని ప్రతిజ్ఞ విని సైన్య మంతయు గగ్గోలువడుచున్నది.

ధర్మ—అది యెట్లు?

భీము—మహాత్మా! అర్జునుఁడు కుమారుఁ జావు వినినప్పు డెత్తివచ్చు నని తలంచి, దుర్యోధనుఁడు సైన్యమ్ముల కుత్సాహమ్ముఁ గల్పించుచుండ, మనప్రతిజ్ఞావచనమ్ములను, సింహనాదమ్ములును విని, సైంధవచారు లాతని కెఱిఁగింప సైంధవుఁడు దుర్యోధనాదులకడ కరిగి, వారల కర్జునుప్రతిజ్ఞ నెఱింగించి, వనమ్ముల కరిగి ప్రాణరక్షణముఁ జేసికొనియెద ననిన, రారాజు వాని నోదార్చి యాచార్యున కాసమాచారం బెఱిఁగింప నతండు నగి—

మ. ఘనకోదండము కేల నంది నిలువన్ గంగాధరుం డైన, న
న్నని వారింపఁ దలంకు, నేఁ గలుఁగ నీ వాపార్థువాక్యమ్ము
లన్, విని భీతిన్ గన నేల? సింధునృప! నా విక్రాంతిఁ
జూపించి, ని, న్ననిఁ గాపాడఁగఁ బన్నెదన్ దురవగా
హవ్యూహ మత్యుగ్రతన్.

అని ద్రోణాచార్యుఁ కర్ణాదియోధవరు లాతనిఁ గాపాడఁ గృతనిశ్చయులై యున్నారు. జనార్దనుం డాచార్యుఁ డిచ్చిన

యభయము తమ్మున కెఱింగింప, నతం డాశౌరితో నిట్లనియె.

శా. భారద్వాజుఁడు, కర్ణ సౌబల కృపాశ్వత్థామశల్యాదిస
ద్ధీరుల్ సంగరమం దెదుర్కొనఁగ భీతిం బొందఁగా నేల? నీ
కారుణ్యామృతవార్ధిఁ దేర్చి మములం గాపాడ నీవుండ, సం
హారమ్మం బొనరింప లేరె? సురలా హా! యంచు నన్నె
చ్చఁగన్.

అదియునుం గాక,

శా. గాండీవమ్మట సాధనమ్ము, రథముల్ గంజాక్షుఁడే తో
లు, ను, ద్దండంబౌ కపికేతనమ్ము సురదత్తమ్మైనశంఖ
మ్మునున్, జెండాదన్ దగనట్టిరథ్యరథముల్ శ్రీకంఠు
నస్త్రమ్ములున్, పాండిత్యమ్మును గల్గ శాత్రవులు విధ్వం
సమ్ముఁ గాకుందురే?

కాన మమ్ముఁ గాపాడుభారమ్ము నీయది యన నామహాను భావుండు వల్లె యనియె.

ధర్మ—తమ్ముఁడా! నీవు చెప్పినవాక్యమ్ములచే నామనమ్మున శోకసంరంభమ్ము లొక్కమా టావహించినవి.

ఉ. బందుగుఁ డైన సింధుజనపాలుని గావఁగ రాజునాజ్ఞచే
నందఱు యోధులుం గలసి యర్జును డాఁకెద రెట్లు లంచు
నా, డెందము కొందలంబడు, కడిందిమదమ్మున నింద్రసూను

గో, విందుఁడు బోవఁగాఁగలఁడు, విన్నదనమ్ము వహింప
నేటికిన్ ?

భీము—ఇవ్విధమ్మగు సరసల్లాపమ్ము లాలించి బృందారకులు నివ్వెఱపడి, దీన నేమిపుట్టునో యని చింతఁ బొందిరి. అంత నాకౌరవస్కంధావారమున ననేక దుర్నిమిత్తమ్ములు పొడసూపె. నే నీయుదంతమ్ము దేవర కెఱిఁగింప వచ్చితిని.

సేవ—(ప్రవేశించి) దేవా! శ్రీకృష్ణభగవాను లనుజసహితులై చనుదెంచి యున్నారు.

ధర్మ—(ఆతురతతో) త్వరగాఁ బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము. (అని నిష్క్రమించును.)

[శ్రీకృష్ణసాత్యకులు ప్రవేశింతురు.]

ధర్మ—(లేచి యెదురేగి) మహాత్మా! కుశలమా?

కృష్ణు—మహారాజ! నీయట్టిధర్మాత్ముని నిత్యముంగనుఁగొను నాకు సేమమున కేమితక్కువ?

ధర్మ—బావలారా! మీ రీయాసనం బధిష్ఠింపుఁడు.

(అందఱును గూర్చుందురు.)

ధర్మ—ఉ. పంకజనాభ! బాల్యమున బాములు పెట్ట సుయో
ధనుండు నీ, వంకకుఁ జేర భక్తజనవత్సలతన్ మముఁ బ్రోచి
నావు, మా, సంకటముల్ హరింప రథసారథి వైతివి సవ్య

సాచి కే, సంకటఁ గోరఁదగ్గ దెది? యీశుఁడ నీవ యెఱుం
గు దన్నియున్.

అయినను సింధురాజును వధింపఁ బోవుపార్థుని రక్షింపవలయు నని మఱొక్కసారి ప్రార్థించుచున్నాను.

కృష్ణ—యుధిష్ఠిరా! నీ కెందుల కర్జునునిగూర్చి యింతభయము? అర్జునుఁడు సామాన్యుఁడా?

ఉ. బంకుతనాలఁ బోవఁ డని పార్థివ! నీవ యెఱుంగదయ్య, నీ
వింక భయమ్ము నొందఁ బనియేమియు లే దరిరాజశౌర్య
పున్, జంకల నింకఁజేయు ఘనశస్త్రులవీర్యమువాఁడు శీర్ష
ముల్, సుంకముఁ బెట్టితీరుదురు చోద్యముగా నృపు
లాతఁడల్గినన్.

మ. ధనురాచార్యుఁడె కాఁడె యెవ్వరయినన్ ధర్మమ్ము వోనాడి
గర్విష్ఠుఁడై యొక్కుమ్మడి వచ్చి దాఁకినను నీకుం బ్రీతిఁగా
వించు నీ, యనుజన్ముఁడు కిరీటి; సింధునృపు నుగ్రాకార
తం గూల్చు, లే, దనియం దాతనికి న్భయం బొకట ధైర్య
మ్మూఁదుమో ధర్మజా!

ధర్మ—నాతమ్ముఁ డట్టివాఁడైనను నీవే యాతనికి బలము. సైంధవునిఁ జంపుట దుస్తరము. వా రెన్నియో యుపాయమ్ములనైనఁ బన్నుదురు. నీసహాయము లేక పార్థుఁడు గె
ల్చుట కల్ల. ఇదివఱ కొనర్చినసాయమ్మున కెంతయుఁ గృ

తజ్ఞులము. ఇప్పు డర్జునుని ప్రతిజ్ఞాభంగంబు గాకుండఁ గా
పాడవలయు నని నీపాదమ్ములం బడి ప్రార్థించుచున్నాను.

కృష్ణు—చ. ఒకకరమందుఁ బగ్గము లింకొక్కకరమ్మున దండ
మూని నేఁ, జకచక తోలుస్యందనముచక్కికి వచ్చెడువా
ర లుండరే, నొకట సహాయ మిత్తు నరి నోర్చి ప్రతిజ్ఞను
నిర్వహించెదన్, బ్రకటితశౌర్యధుర్యుఁ డలపార్థుఁడు సం
దియ మేల నీ కిఁకన్?

యుధిష్ఠిరా! అట్టిమహావీరునకు సారథి నౌట నాయదృష్టము
వనే కదా!

అర్జు—(ప్రవేశించి) నీయనుగ్రహమే లేకయుండిన, నీపార్థుఁ
డు నొకవీరుఁడేనా యేమి? దేవా! నీకృపయే లేకుండిన
నిన్నరాత్రి అగమ్యమ్మగుకైలాసమ్మునకుం బోయి పాశుప
తసిద్ధి నెట్లు గాంచ నేర్తును?

ధర్మ—(సంతోషముతో) ఏమి? పాశుపతసిద్ధి యైనదా? అ
ట్లైనఁ గృతార్థులమే! అది యెట్లుసంభవించినదో చెప్పు
ము. విని యానందించెదను.

అర్జు—అన్నా! ధర్మనందనా! నిన్నరాత్రి నిదురవోవుతఱి
నే నొకస్వప్నముం గాంచితిని. అది కలయో కల్లయో
నాకే సంశయము. అందు శ్రీకృష్ణుఁడు నాకడ కరుదెంచి
పార్శ్వగతుం డయి "శూలపాణియస్త్రమ్ము ప్రస్ఫుటపరిజ్ఞా
నం బైనచో నీవు తప్పక జయద్రథుని బరిమార్పఁగలవు.

అది లేనిచో ద్రోణాదియోధులతోడునీడఁగల వానిఁ గడ
తేర్చుట దుర్ఘటము. నీప్రతిజ్ఞయు సాధారణమైనది కా"
దని నన్నుఁ బ్రయాణమ్ముఁ జేసి యుత్తరాభిముఖమ్ముగాఁ
దీసికొని చనియెను.

ధర్మ—ప్రతిజ్ఞయొనర్చిన మన కుండవలసిన యీవిచార మీ
తని కుంట మనయందలియనుగ్రహము కాని మఱియొండు
కాదు. తరువాత?

అర్జు—అదేమిమాయయో కాని యొకింతన మహనీయమణి
మయం బైన యొక్కమందిరమ్ముం గంటి, మందు—

సీ. మిఱుమిట్లు గొల్పు నబ్బురమైన కాంతిపుం
జంబు భాసిలుశరీరంబు వాని
నర్ధదేహము నందు నలరుపార్వతితోడ
సింహాసన మధివసించువానిఁ
బ్రమథులయెడఁ గనుపఱచుప్రేమను దెల్పు
చల్లనిమందహాసంబువానిఁ
బరమర్షిగణమెల్ల భక్తితో స్తుతిఁ జేయు
చుండఁ బేరోలగం బున్నవానిఁ

తే. గీ. దపనశీతాంశువహ్నినేత్రములవానిఁ
దనరుజడలందు గంగను దాల్చువానిఁ
జటులదందశూకముల భూషణమువానిఁ
గంటి మీశ్వరుఁ గన్నులకఱవు దీఱ.

ధర్మ—(కనులను మూసి) మహాదేవా! గిరిజామనోహరా! నీ భక్తులమగు మాయందు నీవు కృపాంతరంగుడవై యుండ మా కేకొఱంతయుఁ గలుగఁగూడదు. మమ్ము రక్షించు భార మంతయు నీయదియే. అర్జునా! తరువాత?

అర్జు—అన్నా! ఏమనివిన్నవింతును. నేనునిశాసమయమునం దు శ్రీకృష్ణుని కర్పించిన గంధపుష్పాక్షతల నామహాదేవుని దేహమునందుఁ గాంచి విస్మయపడి యామహామహుండు మమ్ముఁ బ్రత్యుత్థాన మ్మొనర్చుటయే యెఱుఁగనైతిని.

ధర్మ—సత్త్వగుణప్రధానుఁ డైన హరియు, రజోగుణప్రధానుఁ డైనశంకరుఁడును మోహగుణప్రధానుఁ డైనకమలాసనుఁడును నొక్కటియే. అందుచేతనే వారికి భేదము గన్పింపక యెవ్వరినిబూజించినను ముగ్గురును సంతసింతురు. తరువాత?

కృష్ణ—(చిఱునవ్వుతోఁ దనలో) తత్త్వ మెఱింగినవాఁ డగుట చేతనే యీతనిమనం బెప్పుడును ధర్మమునం దె యుండి ధర్మరాజను సార్థకనామధేయము గలిగెను.

అర్జు—తరువాత శ్రీకృష్ణభగవానునియాజ్ఞచే నేఁ బాశుపత సిద్ధిం గోరుటయు, నాభక్తవత్సలుం డగుశంకరుఁడు నా కొకకాసారమ్ముఁ జూపి, యందున్న బాణబాణాసనమ్ము లఁ దేర నియోగించుటయు, నే నచట కరిగి—

తే. గీ. అమృతమయమగు నల్లపద్మాకరమున
విషము గ్రక్కుచు నెంతయు భీతిఁగొల్పు
సర్పముల రెంటిఁ గాంచి యాశ్చర్య మంది
యదియ నస్త్రంపుమహిమయే యని తలంచి.

పాదప్రక్షాళనమ్ముఁ గావించి శుచినై, పాముల నుపస్థానమ్ముఁ జేసి ప్రార్థించిన నయ్యవి విల్లమ్ము లాయె. అయ్యవి కైకొని వచ్చి విమలకంధరుమ్రోల నిడితి. అంత నొకబ్రహ్మచారి వింటికి నారిఁ గూర్చి, బాణమ్ములు సంధించుచుండ నే నయ్యది తిలకించుచుండ మహాదేవుఁ డనుగ్రహించి మంత్ర మ్ముపదేశించె.

భీము—(ఆశ్చర్యముతో) ఆహా! పురహరుని వాత్సల్యము. ఇందనుక సైంధవవధనుగూర్చి సంశయించితిని గాని నా మనస్తాపమ్ము తీఱినది. తరువాత?

అర్జు—తరువాత నాబాణబాణాసనమ్ముల యథాస్థానమ్మున నిడి వచ్చి మున్నొసఁగినవరము నివేదింప మహేశ్వరుఁడు సాంగముగాఁ బాశుపతసిద్ధి యొనర్చె. నిద్రయు మేలకువ వచ్చె. నిజముగా నాకుఁ బాశుపతసిద్ధి యగుటవలన నయ్యది కల యని దలంపఁ జాల.

భీము—(అంజలిఘటించి) వాసుదేవా! మహానుభావా! నీ యనుగ్రహమ్ము లేనిచో మాదృశుల కిది యెట్లు సిద్ధించును?

ధర్మ—నిజము. ఇదంతయు వాసుదేవుని కరుణాపరిభావమే. లేకున్న నింతలో నిట్లు జరుగునా? ధన్యుల మైతిమి.

కృష్ణ—దాని కేమిలెండు. అది పరమేశ్వరానుగ్రహము. కాలహరణ మెందులకు? (వినుట నభినయించి) అవిగో కౌరవసింహనాదమ్ములు వినఁబడుచున్నవి. అర్జునా! రణరంగమ్మున కవతరింతము. అగ్రజానుజ్ఞఁగొనుము.

అర్జు—(ధర్మజుని పాదమ్ముల కెఱఁగి) అన్నా! నమస్కారము. సెల వొసంగినఁ బోయివచ్చెదను.

ధర్మ—(లేవఁదీసి కౌఁగిలించుకొని) తమ్ముఁడా! ఫల్గునా!

తే. గీ. సఖుఁడు దైవమ్ము చుట్టమ్ము సరసిజాక్షుఁ
డెపుడు నీపాల వసియింప నింక నీదు
ప్రతిన నెఱవేఱకుండునే? ఖండనమున
జయము కల్గెడు నీకు నిశ్చయము విజయ!

కృష్ణ—బావా! యుధిష్ఠిరా! పోయివచ్చెదము. నీవును సన్నద్ధుండవై మనభీమాదియోధులకు సహాయుండవై యుద్ధభూమి కరుదెమ్ము.

ధర్మ—అట్లే యొనర్చెదను. అర్జునా! నీదేవదత్తారావ మనుక్షణము నావీనులవిం దొనరించుచుండవలయునుజుమా! వేమఱకుము. (భీమునితో నిష్క్రమించును.)

అర్జు—తమయాజ్ఞానువర్తి నయ్యెదను. సాత్యకీ!

మ. ధనురాచార్యుఁడు పంతమూనుచు సదా ధర్మాత్ము నా
యగ్రజాతుని బంధించెద నంచుఁ బ్రీతిఁ గురునాథుం
జూచి పల్కెం గనుం, గాన నింతింతలు దానిమూలమునఁ
జేకూరెం గదా నీ వెఱుం,గని దేమున్నది? ధర్మనందను
నీకం గాపాడఁగా నుండుమా.

చ. సమయమున ప్రచనప్పు డీక శస్త్రగురుండు యమాత్మ
జాతునిన్, విపులునిఁ బట్టఁ జూచు, నతివిద్విషవృత్తినిఁ
బూను ద్రోణువి,క్రమము నెఱుర్ప లేఁడు మనరాజు సహా
య మవశ్యమై చనుచున్, సుమతుఁడ! నీవ బోరివఁ దగు
శూరుఁడ వంచు నెఱింగి కోరితిన్.

కృష్ణ—తమ్ముఁడా! నిజము. నిజము. ధర్మరాజును గాపాడుకొనుట యొకయెత్తును, సింధురాజుం జంపుట యొకయెత్తును నై యున్నవి. (జనాంతికము) పాండవసైన్యమం దర్జునునితర్వాత నిన్నుఁ బోలినవీరుం గానము. నీవున్న యెడ ధర్మజుఁ డర్జునుఁ డున్నయట్లు సంతసించును; కాన ధర్మరాజుం గాపాడుచుండుము.

సాత్య—చిత్త మట్లే యొనర్చెదను. (నిష్క్రమించును.)

(కృష్ణార్జునులు ముందుకు రాఁగా వెనుక తెరపడును.)

కృష్ణ—అర్జునా! చూచితివా! కౌరవవాహిని యెట్టి వ్యూహాకారమ్మున నేర్పడియున్నదో?

అర్జు—(పరికించి) ఔనౌను. మొదట నొకశకటవ్యూహమ్ము

ను, దానికిఁ బశ్చిమార్థమ్మున గర్భవ్యూహమ్ముగాఁ బద్మ
వ్యూహమ్మును, దన్మధ్యమ్మ మొదలుకొని సేనాముఖ
మ్మువెనకుం జాలి నిగుడునట్లుగా సూచీవ్యూహమ్మును,
గన్పట్టుచున్నయవి. వాసుదేవా! శకటవ్యూహముఖ
మ్మున గురుండు నిల్చియున్నాఁడు. చూచితివా?

ఉ. అల్లదిగో కనుంగొను మహాస్పతిఁ దాఁకెడు వేదికాధ్వజం
బల్లదె సాంధ్యరాగవిమలాకృతి నందెడు వారువమ్ములన్
వెల్లనివాగతో మిగులఁ దేజమునన్ శ్రితవర్ణ మొప్పఁగా
నల్లదె ద్రోణుఁ డర్థిని మహాధనువుం గొనెఁ గాలరుద్రుఁడై.

కృష్ణు—అర్జునా! సూచీమధ్యస్థానమ్మువైపునకుం దృష్టి
నిగుడ్పుము.

చ. కురుధరణీవిభుండు రణకోవిదు లందఱుఁ దన్నుఁ గొల్వఁగా
నరు దగునట్టిశౌర్య మలరారెడుపోలిక నొప్పుచుండె, నీ
వఱకును బార్థుఁ డాహవమువంకకుఁ జేరఁ డిదేమియంచు
భూవరుఁడు తలంపఁబోలు నదె వానిముఖమ్మును జూడు
మర్జునా!

(కురుసైన్యమువంకఁ దిరిగి నిందాగర్భముగా)

ఓయీ! కౌరవేశ్వరా! తొందరపడెద వేల? అర్జునుఁడు వ
చ్చుచున్నాఁడు. అవశ్యము మీవికవిక లన్నియు నడం
గును.

అర్జు—కృష్ణా! అయ్యదియే సూచీముఖమ్మునఁ గృతవర్మా
దు లుండిరి. కాని సైంధవుఁ డెచ్చటను గాన్పింపఁ డేమి?

కృష్ణు—అర్జునా! ఎంత వెఱ్ఱివాఁడవు. వానిని నీవు వధింపఁ
బ్రతినం బూన నీమొదుట నేల పెట్టుదురు?

చ. కనుఁగొనుమయ్య! మొగ్గరముఁ గంటివె? దానికి వెన్క
నూఁడు యోజనములదూరమందుఁ గురుసైన్యముజాడలఁ
జూడవచ్చు, నెమ్మనమున సైంధవుం డచటమధ్యగతుం
డయియుండునంచుఁ దోఁచు నరుఁడ! జాగుసేయ కలశూ
రులు వేచిరి నీదురాకకై.

(చేచాయఁ జూపుచు) నాచేచాయం దిలకింపుము. మనసైన్య
ము మనరాక కువ్విళ్ళూరుచున్నది. త్వరగాఁ బోదము
రమ్ము. (నిష్క్రమింతురు.)

[అంత ధనుష్పాణియై ద్రోణుఁడు ప్రవేశించును.]

ద్రోణు—ఆహా! దైవమా! నేఁ బ్రాణంబు ప్రాణంబుగా
మన్నించుపాండవులపైఁ గత్తిఁగట్టఁ జేసితి వేల? మనమునం
దిష్టము లేకపోయినను దుర్యోధనునియొద్ద నునికిం జేసి
కదా నాప్రియశిష్యుం డగు నర్జునుని దాఁకవలసివచ్చినది!
(మెప్పుతో) ఆహా! ఏమి యీపార్థుని విక్రమము.

ఉ. మోసము వచ్చెనంచుఁ దనమోమున వెల్వెలఁబోవ సైన్య
మా, వాసవపుత్త్రభీకర మవారితశౌర్యముఁ జూచి జంకె, న
న్నుల్లాసము డిందియుండెఁ బదిలమ్ముగ నొక్కెడ దాఁగ

నెంచెఁ, బేర్వాసికి నెక్కియున్న నలపార్థు నెదిర్చెడువార లుందురే ?

దుర్మర్షణుండాతని నెదిర్చి పాఱిపోయెను. సైన్యమంతయు నల్లకల్లోల మయ్యె. ప్రగల్భములుపల్కుచు దుశ్శాసనుఁ డడ్డపడెను కాని, విముఖుఁ డయ్యె. సైంధవుపై మనస్సునిల్పి పార్థుఁడు నే నిచ్చటనుండుటఁ గాంచి, నమస్కరించెను. (శరీరము పులకల నటించి) ఆహా ! ఏమి యాతనివినయము !

శా. "దేవా ! నిన్ను భజింతు నెల్లపుడు భక్తిన్ నీరణప్రౌఢిమం
బెవార ల్విదళింపఁజాలుదురు? నేనేకాదు రుద్రుం డనిన్
భావంబం దెదిరింపఁజాలఁడు, వధింపం బోయెద న్సైంధవు
న్నీవొక్కించుక దారి నీయఁగదవే నిర్నిద్రశౌర్యాంచితా!

అని యాతఁడు ప్రార్థించెను. కాని నే నాతని నిలువరించితిని. సైంధవునిం గాపాడెద నని మాట నిచ్చుటచే నాతనికి దారి నీయలేకపోయితిని. (సంతోషముతో) ఆహా! శిష్యుఁ డన నర్జునుఁడే శిష్యుఁడు. ఏమి యాతనిగురుభక్తి !

మ. తను నే సేయక నన్ను నేయఁగ మదిం దల్పండు మున్ముం
దు నన్నని మోదమ్మును బొందు, నట్టినరు దుష్కాలమ్ము
నం జేసి నే, ననుకంప న్విడనాడి, దుర్మతికి లోనైయుంట
చేఁ గాదె, వానిని సంగ్రామమునం దెదుర్కొనఁగ నేనే
సిద్ధమై యుండుటల్ ?

కొంతసేపు నాతోఁ బోరి పోరి, విసిగి వేసారుట నవలోకించి, భక్తవత్సలుండగుకృష్ణుండు తేరు నాకుఁ బ్రదక్షిణముగాఁ బోనిచ్చునెపమ్మున శకటవ్యూహమ్మునఁ జొనిపె.

చ. నిలు నిలు మాఁగు మాఁగు మిటు నీచపుఁ గార్యముఁ జే
యఁ జెల్లునే, కల దొక్కొ? వీరు లిట్లు కనఁగా రిపుకోడి
రణమ్ము వీడి వ్రచ్చలవిడిఁ బోవు టొందయినఁ; జయ్యనఁ
బాఱుట శౌర్యమే? ననుం, దలఁపడి గెల్చి పోవుము; పృ
థాతనయా ! యిఁకఁ దేరుఁ ద్రిప్పుమా.

అనుచు వెన్నంటితిని. అర్జునుండును, నాయందలిప్రేమఁ దలంచి నాప్రతిజ్ఞ నిర్వహించుకొననీయుఁ డని ప్రార్థించుచు వ్యూహమ్మునఁ జొచ్చె. దారియందుఁ గేకయాదు లతనిం దలపడిరి. ఎవ్వ రడ్డుపడినను, సామజమ్ము తటాకమ్ముఁ జొచ్చినరీతి, మొగ్గరము భేదించుచుఁ, బోవుచుండ వానిం దలపడితిని. అర్జునుఁడు నిశితనారాచమ్ముల నన్ను నొప్పించె. నే నిరువదియైదుమార్గణమ్ములఁ గృష్ణుని నొప్పింప, నాధాటి కాఁగంజాలక రథంబు కృతవర్మసైన్యమ్మునం జొనిపె. నేఁ జేయునది లేక మొగ్గరముఖమునం గాపాడుకొన వచ్చితిని. వీరధర్మమును వీటఁబుచ్చి యర్జునుం డట్లుఱుగ నేల? (యోజించి) పాప మతఁ డేమి చేయును ?

మ. అతఁడే కా దెవ రేగుదెంచినను నీయాచార్య గెల్వంగలే
రతిభక్తిం బ్రణమిల్లి దారి తన కీయం గోరె నాతండు, పె
న్వాతలం బెట్టఁగ నేను సిద్ధమయితిన్ వేవే కృప న్వీడి, యే
గతి నోర్వంగలవాఁడు మద్వితతదోర్గర్వమ్ముఁ బార్థుం డహా!

అదియునుం గాక,

ఉ. పట్టినపట్టు దుస్తరము భానుఁడు గ్రుంకకమున్న సైంధవున్
బట్టి వధింపఁగావలయుఁ, బంతమునన్ గురుఁ డడ్డమయ్యెఁ;
యే, తట్టునఁగూడ శాత్రవులు తామరతంపరలై చెలంగి, రీ
వట్టున మార్గ మింకొకటి పాపము! పార్థున కేది కల్గెడిన్?

(దిశలుపరికించి) దుర్యోధనుఁడు కాఁబోలుఁ గోపాకులితమా
నసుఁడై యిట్లరుదెంచుచున్నాఁడు.

సుయో — (ప్రవేశించి కోపముతో) పెద్ద లని నమ్మి గోము
ఖవ్యాఘ్రింబ వగు నీకు సైన్యాధిపత్యం బొసంగినఫల
మనుభవించుచుంటిని.

ఉ. పాండవపక్షపాతియ భవద్హృదయంబని నే నెఱుంగుదున్
ఖండనమందు నీకు నలపార్థుఁడు లెక్కయె? కాక యా
తఁడున్, బాడితుఁడే? దయం బఱపి వానికి మార్గము ని
చ్చినాఁడవే, దండుగ కాక, కార్ముకముం దాల్పంగ నేటికి
నీవు బాపఁడా!

నీ వర్జునుని మొగ్గరమ్ముఁ జొఱనిచ్చుటచేఁగదా శ్రుతాయుధ
ప్రముఖమహారథు లందఱు మడిసిరి? అదియునుంగాక.

మ. అని రక్షించెద వంచు నెంచియె కదా యాచార్య! నా బా
వ న్నెమ్మనమందున్ దనసేను మెంచి రణసీమం జొచ్చె లే
కున్న నేఁ, వనమందొ, మఱియొండు చోటనో వసింపన్
బోద్రు పోదే? నినున్, ఘనుఁ డంచెంచ మరందలిప్త మ
గు ఖడ్గంబైతివే భూసురా?

ద్రోణ — (కోపముతో) ఓయీ! దుర్యోధనా! ఏల నోటికి
వచ్చినట్లెల్ల దూషించెదవు? బ్రాహ్మణుండను, వృద్ధుండ
ను నగు నే నేమి సేయఁగలుగుదును?

తే. గీ. నీకు రెండవప్రాణమ్ము నీసఖుండు
కర్ణుఁడును నీవు సైంధవుఁ గాచుకొనుఁడు
విషము గ్రక్కెడుపాములఁ బెంచ నేల?
యిచ్చవచ్చినరీతిఁ జేయుంచుకొనుము.

(వెడలిపోఁబోవును.)

సుయో — (పాదములఁబడి) దేవా! మీ రిట్లాగ్రహించుట
ధర్మమా?

తే. గీ. ఆర్తిలో మున్గితిని గాన నట్టు లంటి
నాదుతప్పుల క్షమియించి నన్నుఁ గావు
మయ్య! అల ధనంజయుఁ జూచి యడలుచుండు
సైన్యమును గావఁగదవయ్య సద్గురుండ!

ద్రోణ — (మందహాసముతో) దుర్యోధనా! సర్వమెఱింగియు
నన్ను దూషించెద వేల? వెన్నిచ్చిపోవుచుండిన పార్థు

నెంతవఱకు వెన్నంటుదును. మొగ్గరముఖమ్మున నే లేని యెడలఁ బాండవబలంబు మనవారలఁ జించి చెండాడుదురు. అదియునుఁగాక, ధర్మజునిఁ బట్టియిచ్చెద నన్నప్రతిజ్ఞ మఱవరానిదై యున్నది. కాన నే నొకహితోపదేశ మ్మొనర్చెద, నట్లొనర్పుము.

ఉ. నీవును బార్థుఁడుఁ గ యువలె, నిస్తులవీర్యము కల్గువారలే
కావున, నాతనిఁ గదిసి కౌరవనాథ యదల్పుమయ్య! నీ
చేవనుజూపి కీర్తిరమఁ జెందఁగ యత్నముఁజేయుమయ్య!
యీ, భూవరులందఱుఁ భయము పూర్తిగ వీడఁగ భూ
వరోత్తమా!

సుయో.—ఆచార్యా! ఏల దీనావస్థఁ బొందియున్న నాతోఁ బరిహాసనములు?

ఉ. లోకములన్నియుఁ గడియలోపల గెల్వఁగఁ జాలునట్టివాఁ
డేకడ కేగినన్ జయము లిమ్ముగఁ బొందెడువాఁడు, శా
త్రివా, నీకము వాని నోర్చుటకు నేరదు; దుర్జయుఁ; డట్టి
పార్థు నే, వీఁక నెదుర్పఁ జాలుదును; భీరుఁడ నంచును గేలి
సేయుదే?

ద్రోణు.—సుయోధనా! నేఁ బరిహాసమున కనుట లేదు. నీవనినట్లు పార్థుం డట్టివాఁడే యగును. కాని నే నుపాయము చెప్పుచుండ నీకు భయ మేల?

సుయో.—మహాత్మా! క్షమింపవలయును. మానసము డో

లాందోళన మంది పరిహాసించితి రని దురభిప్రాయపడితిని. అయినను,

ఉ. నీవు విధించుచో గురుఁడ! నీపదపద్మములాన సున్ము నేఁ
బోవఁగనుంటి నేపనికిఁ బుచ్చిన, సందియ మింత లేదు; నేఁ
జేవనుజూపి సంగరముఁ జేయుదు నోయనఘుండ! కాని,
యీ, భూవరుఁ డ్రోణ నన్నసడిఁ, బొందక యుండెడునట్లు
చేయుమా!

ద్రోణు.—దుర్యోధనా! నే నొకయద్భుతమాహాత్మ్యముచే నెసంగు కవచం బొసంగెదను. అది ధరించినచో విశిఖమ్ము లేమియుఁ జేయఁజాలవు. ఆకవచమ్ము ధరియించి నీ వీనాఁడు రణమ్మున నిశ్శంకం దిరుగుము. ర మ్మొసంగెదను.

సుయో.—మహాప్రసాదము. అర్జునుని మొగ్గరమ్ముఁ జొఱ నిచ్చితి రని మిమ్మనరానిమాటలంటిని. అవన్నియు మఱచి దయాంతఃకరణమ్మున నన్ను మన్నింపవలయును. మీ కివే పదివేల వందనములు.

ద్రోణు.—సుయోధనా! మేము బ్రాహ్మణులము. మాకు దీర్ఘకోపంబు సనదు. నీయభీష్టానుసారంబున వర్తింపక నే నెందుఁ బోవుదును! రమ్ము కవచ మ్మొసంగెద.

సుయో.—చిత్తము. అనుగ్రహింపఁబడితిని.

(ఇద్దఱును నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః

విజయప్రతిజ్ఞ.

చతుర్థాంకము.

యుద్ధభూమి.

[కృష్ణార్జునులు ప్రవేశింతురు]

కృష్ణు — అర్జునా! నీవిలువిద్యానైపుణికి సంతసించితిని.

మ. వరదివ్యాస్త్రముచే వసుంధరను నెవ్వాఁడైన భేదించి
భూ, వరులాశ్చర్యము నొందఁ దోయమును సంపాదించి,
సంగ్రామమందు రయంబొప్పఁగ శత్రుభూవరులకున్
దుర్భేద్యమౌ బాణపం, జరముం గట్టి తురంగమంబుల కి
టన్ సంతాపముం బాపునే?

తురంగములు నీరముఁ ద్రావినయనంతర మెక్కించుక విశ్రమించితిని. అంతదనుక, నీవు మహాయోధుఁడ వగుటచే నీధనుర్విద్యానైపుణిం జూపి, నన్నును, యశ్వమ్ములను గాపాడుచు, శత్రుసైన్యమ్ములఁ జీకాకు నొందించితివి.

అర్జు — బావా! మహానుభావ! ఇదంతయు నీకృపావిశేషమ్మే గాని నాప్రజ్ఞ కాదు. వృథాస్తోత్రపాఠములచే నన్ను సిగ్గుఁబఱుపకుము.

మ. ధరణీచక్రము సంచలించుఁ జుమి నీదాక్షిణ్యసంపాదకుల్
శరజాలమ్ములఁ జొన్పుచుండి యరులన్ శౌర్యమ్మునైఁ
దునుమించుచో, నరవిందాక్షుఁడ నీవు గల్గ భువి నాయశ్వ
మ్ము లేమౌను; భూ, వరులెల్లం గుమిఁగూడి వచ్చినఁ
గృపాపారీణ! నే నాఁపెదన్.

కృష్ణు — నాయందు నీకుఁ గలభక్తిచే నట్లనుచుంటివే కాని, నీ వొకరిసహాయ మిసుమంతయుఁ గోరవు. నేఁడు విందానువిందులతోఁ బోరునపుడే నీపరాక్రమ మెఱింగితిని.

అర్జు — బావా! నీతో నొక్కవిషయము ముచ్చటింప మఱచితిని. నేను విందానువిందులతో సమర మొనర్చునపు డాచార్యు లున్నవైపునఁ గొరవసింహనాదమ్ము లొక్కుమ్మడి వెలువడినవి. కారణం బేమి ?

కృష్ణు — ఆసింహనాదంబు లుభయబలంబు లొనర్చినవి కాని యొక్కరివి కావు.

అర్జు — (ఆశ్చర్యముతో) ఉభయసైన్యము లొక్కసారిగ సింహనాదము లొనర్చుటకు మహత్తరమైనకారణ ముండ నోపును.

కృష్ణు — అర్జునా! సావధానుఁడవై యాకర్ణింపుము. ద్రోణ

దృష్టద్యుమ్నులును, జితసేనభీమసేనులును, దుశ్శాసనసాత్యకులును, శకునినకులసహదేవులును, అలంబసఘటోత్కచులును, నొండొరులం దలపడి శరాసారమ్ముల ముంచుకొనుచున్నడ, ద్రోణుండు కుపితుండై, దృష్టద్యుమ్నునిపై నొకదొడ్డనారాచం బేయ, దుశ్శాసనునితో యుద్ధం బొనర్చుచున్నసాత్యకి, పార్షదుని కడ్డుపడి, దానిని దుత్తునియలు కావించెను.

అర్జు—బలే! సాత్యకీ! మంచిపని చేసితివి. తరువాత?

కృష్ణు—ఉ. కోపము తాపముం గదుర, కుంభజసాత్యకు
లొండొరుల్ మహా, చాపములన్ ధరించి పటుసాయక
ముల్ బరఁగింపుచుండఁగా, బాపనిచాపముం దునిమెఁ
బాండవమధ్యమ ! నీదుశిష్యుఁ డుద్దీపితశౌర్యధుర్యుఁ
డయి దేవత లెల్లరుఁ దన్ను మెచ్చఁగన్.

ఇట్లు ద్రోణుండు నిరాయుధుం డై

ఉ. వేఱొకచాప మెత్తి శినివీరుని మార్కొన, నాతఁ డంత
బల్, నారసమున్ గ్రహించి తునుమన్, మఱి వేఱొక వి
ల్లు నెత్తె, దు, ర్వారబలుండు సాత్యకియు వారక దానిని
గూడఁ ద్రుంచె, నీ, తీరున నాతఁ డెత్తుటయు దీప్తశరం
బులఁ ద్రుంచె నీతఁడున్.

కం. ఎత్తిన చాపము లన్నియుఁ
దుత్తునియలు గాఁగ నేసె, దోర్బలమున న

త్యుత్తముఁ డని ద్రోణుఁడే
చిత్తమునన్ సంతసించి శినిసుతు మెచ్చెన్.

అర్జు—(ఆశ్చర్యముతో) ఆహా! ఏమి మన శైనేయుని విలువిద్యాపాటవము!

కృష్ణు—అర్జునా! ఆశ్చర్య మొంద నేల? అతం డెవరు? నీ శిష్యుఁడే కదా!

అర్జు—దేవా! తరువాతసంగతి వినుటకు నామానసము తొందర నొందుచున్నది.

కృష్ణు—అర్జునా! అట్లైన వినుము.

శా. శైనేయుం డటు శౌర్యధైర్యములు నుత్సాహమ్ము దీపిం
పఁగా, నానాస్త్రమ్ములఁ జాపముల్ విఱువ, ద్రోణాచా
ర్యుఁ డత్యుగ్రతన్, భూనాథుల్ గన సాత్యకిన్ రణము
నం బూర్ణాహుతిం జేయఁగా, లోనం జింతిలి బాణ మే
య, నతఁ డాలో నేసె నాచార్యుఁడున్.

ఇట్లిరువురిచే విడువంబడిన—

తే. గీ. బాణములు రెండు నంబరపథమునందుఁ
జాలపటిమను బోరె నాశ్చర్య మొప్ప
నొకటి వేఱొకదానిని నోర్వలేక
సురిగి విఱిగెను జూపరుల్ చోద్య మంద.

అందుచే నుభయబలమ్ము లొక్కసారి సింహనాదమ్ములు గావించినవి.

అర్జు—ఆహా! సాత్యకీ! ఎంతవింత కార్య మొనర్చితివి. నా
కంటెను నీవు గురుభక్తిఁ గలవాఁడవు ఏమన?

తే. గీ. గౌరవము సేయఁ దగుగురుఁ గాదటంచు
సంగరముఁ జేయ మదియందు సాహసింతు
గురునిగౌరవమును నిల్పఁ గోరి రణము
గురుని గురునితోఁ సేయంగఁ గోరినావె?

అకటా! గురునితో గుద్దులాడు టుచితమా? ఏమి చేయు
దును!

ఉ. పాపి సుయోధనుండు మన భాగపురాజ్యము నీయకుండఁ
గన్, బాపఁదలంచి సంగరముఁ బన్న, మహాత్ములు వాని
పేటిలోఁ, గాఁపుర ముంటచే నతనిఁ గావఁగ నెంచి తదీయ
పక్షమై, మాపయి నెత్తివచ్చి రిది మాదుపురాకృత మెల్ల
భంగులన్.

కృష్ణు—అర్జునా! ఏల నీ కీవెఱ్ఱి?

చ. కదనము సేయుపట్లఁ దలఁకం బని లేదని చెప్పియుంటి నీ
వది మదియందుఁ జేర్ప కిటు లక్కటా! వారలు వీర లంచుఁ
జూ, చెవ విది వీరధర్మ మొకో? చేతికిఁ జిక్కిన వారి నెల్ల
వేఁ, జటుపును! నీవె యిట్లు యిన జన్య మెటుల్ తుదనెగ్గు
నర్జునా!

అర్జు—వాసుదేవా! (అర్ధోక్తియందు)

కృష్ణు—అర్జునా! అదె నీపుత్రఘాతి యగు సింధురాజు.

అర్జు—(రభసముతో) ఏఁడి! ఏఁడి! సైంధవుఁడు—(నలు
దిక్కులఁ జూచును.)

కృష్ణు—(తేఱిపాఱఁ జూచి) సింధురాజు కాఁడు. దుర్యో
ధనుఁడు.

చ. కనులను విస్ఫులింగములు గాఢతరమ్ముగ రాల, ఘోర
రూపును గవచమ్ముఁ దాల్చి, కురుభూపతి యీదెస
నుండి రాదొడంగెను గనుఁగొమ్ము పార్థ! పరఁగింపుము
బాణపరంపరల్ వడిన్, దనువున గ్రుచ్చి, యీతనిమదం
బడఁగింపు నిమేషమాత్రిలో.

సుయో—(ప్రవేశించి కోపముతో)

శా. ఏరా! పాండవమధ్యమా! సమరమం దీరీతిగాఁ దద్ద
యుం, గ్రూరత్వమ్మున మొగ్గరమ్ముఁ జొరితే ద్రోణుం
డు వీడంగ; నీ, ధీరత్వం బిట సాఁగిరాదు తన కంతేవాసి
వౌ నిన్నుఁ దా, శూరుం డయ్యు గురుండు వీడెను గతా
సుం జేయ నేఁ జాలనే?

ఇదివఱలో నే నేమఱియుండ నీవు జయమ్మం గాంచితివి.
నేఁ డటుల గాదు. నీయాటలు సాఁగవు.

అర్జు—ఓరీ! కౌరవజఘన్య! నేఁడు నీ కేమైనను నూతన
శృంగము లుద్భవించినవా?

మ. చన దుర్యోధన! నీదుసైన్యము రణోత్సాహమ్ముఁ జాలిం
చి యా, ఘనమాగాలికిఁ బాయ్యలై పఱఁగుమేఘవ్రాత

మన్నట్లుగా, వనముం గాల్చు హుతాశనుం డనఁగ దర్పం
బేర్పడం గప్పెదన్, ఘననారాచపరంపరాహుతుల వీఁ
కన్ నిన్ను నీసేనలన్.

సుయో—ఓరీ! కౌంతేయ! నీప్రగల్భము లింతతోఁ గట్టిపెట్టుము. నీపరాక్రమము తాతతోఁ బోరునప్పుడే తెల్లమాయెను.

ఉ. ముందు శిఖండి నుంచియె ప్రమోదము నొందుచు వెన్క
నుండి నీ, పందతనంబు బైటఁబడ బాణము వీడి మహా
త్ము భీష్మునిన్, మ్రిందఁగఁ జేసినావు సమరమ్మున, య
ట్టిడు నిన్నుఁగూడ నే, చందమునన్ గణింపఁ దగు శౌర్య
సమన్వితుఁ గాఁగ మూర్ఖుఁడా!

కృష్ణు—సుయోధనా! మీ రొనర్చినదుండగమ్ములలో నిది యెన్నవవంతును గాదు. అర్జునుని పందతనమ్ము నీవు నేఁడెఱింగితివి కాని, నీపందతనము మేము చిరకాలమునుండియు నెఱుంగుదుము. అర్జునా!

ఉ. మున్నల జూదమందుఁ గురుముఖ్యులు చూడఁగ ధర్మజా
తుఁ డా, పన్నత నొందఁగా ద్రుపదుపట్టికిఁ బుట్టము లొల్వఁ
జేసె, నీ, చిన్నికుమారుఁ గూల్పఁ దగు చేవ యొకింతయు
లేక మాయలఁ, బన్నినదుర్మదాంధుఁ గెడపం దగు వీని
నిమేషమాత్రిలో.

అదియునుంగాక,

తే. గీ. సింధురాజును బణముగాఁ జేసి వేగ
నాహవం బనుజూదమ్ము నాడఁ దగును
కురువిభుండును, నీవును; కుంభజుండు
నేను మీమధ్య ధర్మమ్ము తేర్పరింప.

కానఁ దద్ద్యూతమ్మున సుయోధను నోడించితివేని,

తే. గీ. సమర మనుజూదమున రాజు చావు నరసి
యొక్కక్షణమున సైన్యమ్ము లూహదక్కి
నాల్గువైపుల కొదుగు నన్యాయ మనుచుఁ
జూడఁ బోకు, బాణాక్షముల్ వీకుమయ్య!

సుయో—కృష్ణా! నీనేస్తమ్ముఁ గలపాండవుల కన్యాయమ్ము గాక న్యాయ మెచ్చటిది?

ఉ. పాలను ద్రావి, పూతకినిఁ బట్టి వధించినదుండగీడ! గో
పాలుఁడ! పార్థుతేరు గడపం జనుదెంచియు నాయుధ
మ్ము నే, నాలమునన్ ధరింప నని న్యాయము వీడి ధరించి
భీష్మునిం, గూలుప నెంచినాఁడవు సఖుల్ గద వీరలు
నీకు దుర్మతీ!

అర్జు—బావా! వాసుదేవ! ఈదురాత్ముఁడు నోరికివచ్చినట్లెల్లఁ బ్రేలుచున్నాఁడు.

ఉ. ద్రౌపదిపైన్ దురాత్మకుఁ డుదగ్రతఁ బెట్టినబాము లెల్ల
నం, తాపము నొందఁజేయవె? యథార్థము కోపముఁ
బెంపవే? మహా, పాపి యితండు వీనిఁ గనఁ బాపము రా

దాఁకొ? వీనిప్రాణముల్ బాపి యశంబుఁ గొందు నీఁకొ
వాజినాథ! రథమ్ముఁ బూన్పుమా.

కృష్ణ—అర్జునా! అట్లే చేయుదును.

(పరిక్రమింప యత్నింతురు.)

[తెరలో]

ఓహో! కౌరవచమూపతులారా!

ఉ. రాజు సుయోధనుం డట దూరంబునఁ బార్థునిఁ దాఁకు
చుండె, వే, వే జనపాలుఁ గావఁ దగు వీరులు నందఱు నేగి;
లేనిచో, రాజును గావ దుర్లభ మరాజక మౌ మనసేన
నేఁడు; కాం, భోజనృపాల! సేనఁగొని భూపునిఁ గావఁగఁ
బొమ్ము వేగమే.

సుయో—ఓ కౌరవచమూపతులార! ఓ కుంభపౌత్ర!

ఉ. భీతిఁ గనంగ నేల? పటుభీకరభల్ల మొకండు గుచ్చి, యా
నాతిని జంపినట్టిదు, జనార్దను గూల్చెద, వేఱొకమ్మునన్
దాతనుగూల్చి పేరుగను ధర్మజుతమ్ముని గూలనేసి నే,
నీతఱి సంతసమ్ము వహియించెదఁ జూడుఁడు నాప్రతా
పమున్.

(అర్జునునివైపు తిరిగి) ఓరోరి! పాఱుఁబోత! అర్జునా!

చ. జగములనన్నిటిన్ గెలువఁ జాలినవీరుఁడ వంచు నిన్నుఁ
బేర్మిఁ గనఁగఁ జాటుచుండు రిది మేలని మెచ్చి బహూక
రించు నో, వగతుఁడ! కృష్ణుఁ డెల్లపు, డబద్ధము పౌరుష

ముంట నీకు, నీమగటిమి నీకు సేతు నను మార్కొను
మీవు రణాంగణంబునన్.

రమ్ము. (నిష్క్రమించును.)

కృష్ణ—పార్థా! వింటివా వీని మదాలాపములు?

అర్జు—వింటిని.

మ. అతిగర్వోద్ధతుఁ డౌచుఁ దిర్గుచు నరణ్యంబందు శూరుం
డె? దీ,నతి గంధర్వులచేతఁ జిక్కి కడుబన్నం బాదె; సంత
ప్తుఁడై, పతి నన్నంపఁగ వీనిప్రాణములఁ గావం బోతి
నానాఁడు, వీ, నితరంబే దురమం దెదుర్కొనఁగఁ, గాని
మ్మిప్డె శిక్షించెదన్.

(బాణప్రయోగము నటించును.)

అర్జు—(నొచ్చుట నటించి యాశ్చర్యముతో) ఇదేమివింత?
నాయస్త్రంబు లాసుయోధనునియందు నిష్ఫలంబు లగు
చున్నవే!

ఉ. ఇమ్మెయి సర్వసాధనము లేసితి నొక్కటియైన వానిదే
హమ్ముఁ జొఱంగ లేదు; నతఁ డశ్వములన్ నను గాడ
నేసెఁ, దేజమ్మున సర్వలోకగురు శంకరు నోర్చినవాఁడ;
నాదు బా,ణమ్ములు వమ్ము లయ్యెఁ గురునాథు నెడన్; గత
మెద్ది యో కదా?

ఆశ్చర్యముగా నున్నదే?

శా. నాకన్నుల్ భ్రమఁ జెందెనో, నిజముగా నారాచముల్
వ్యర్థమై, తాఁకం జొచ్చెనొ వానిదేహమున, నాదర్పమ్ము
వమ్మయ్యెనో, లేకన్ లేదిటువంటివింత, నిఁక నేలీలన్
దురంబందు దు, ర్ధరున్ గెల్చెద నంచు సంశయము బా
ధింపంగఁ జొచ్చెన్ హరీ!

కృష్ణ—(ఆలోచించి) అర్జునా! ఇది దుర్యోధనుని శక్తి కాదు. అతఁడు ధరించినకవచమ్మును జూచితివా? దాని ప్రభావమై యుండనోపు.

అర్జు—ఔనౌను; ఇతని కిట్టికవచం బెట్లు లభించెనో?

కృష్ణ—ఒకవేళ నాచార్యప్రసాద మేమో?

అర్జు—(స్మృతి నభినయించి) జ్ఞప్తికి వచ్చినది. ఈకవచమ్ము దేవసంరక్షణార్థమై దేవేంద్రున కొక్కమహానుభావుం డొసఁగెనఁట. అతం డంగిరసున కిచ్చెను. అంగిరసుం డాత్మజుఁడైన బృహస్పతి కిచ్చెను. దేవగురునొద్దనుండి యగ్నివైశ్యుఁడును, అగ్నివైశ్యునుండి యాచార్యుఁడును సంపాదించి రని యమ్మహాత్ముండే చెప్పుచుండెడివాఁడు.

కృష్ణ—అర్జునా! ఇది యదియేమో? దీనిని భేదించినఁగాని యితఁడు మనకు సాధ్యుఁడు కాఁడు.

అర్జు—వాసుదేవా! నాయొద్ద సర్వకవచభేద్యం బగుమహాస్త్రం బొండు కలదు. దానిచే దీనిని బ్రతిహత మొనర్తును. చూడుము. (బాణప్రయోగము నటించును.)

[తెరలో]

అర్జునా! అర్జునా! సుయోధనునిపైఁ బోవకమున్ను నీప్రాణములం గాచికొమ్ము.

శా. సారాచారనిరూఢుఁడైన ధనురాచార్యాత్మజుం డుండ,
నీ, రారాజు న్వధియింప నేరి కగు? నారాచమ్ము సం
ధింపఁ గ, న్నార న్గాని యూరకుండు నె? రణంబం దాచు
రాచారు నె, వ్వార ల్గావఁగ నెంచిన న్విడదు మద్బాణ
మ్ము ప్రాణమ్ములన్.

కృష్ణ—(అటుచూచి) అయ్యో! కవ్వడీ! నీచే విడువంబడిన మహాస్త్రం బాగురుపుత్త్రునిచేఁ బ్రతిహత మయ్యెను. మరలఁ బ్రయోగింపుము.

అర్జు—మహాత్మా! పునఃప్రయోగమ్మున కిది నిష్ఫలం బని విందుము.

చ. పరవస మొప్ప నేఁ గనలి వారిజలోచన! దుర్మదాంధుఁ
డీ, కురుపతి కంచుకం బవిసి కూలఁగ నస్త్రము నేసి
యుంటి; నా, గురుతనయుండు మధ్య నది కోపభరమ్మునఁ
గూలనేసె, నీ, వఱిమఱి నొంద నేల? వివిధాస్త్రములం
బరఁగించి ద్రుంచెదన్.

ఈమరాత్ముం డీకవచ మ్మున్నంతవఱకుఁ దన్నెవ్వరు గెల్వఁజాల రని కృతనిశ్చయుఁడై యున్నవాఁడు. నావింటిబలిమిచే సాధించెదను జూడుము.

(బాణప్రయోగము నటించును.)

కృష్ణు—(నిదానించి చూచి) అర్జునా! నీబాణంబులకునొచ్చి నిరాయుధుండై దుర్యోధనుఁడు పోవుచున్నాఁడు. వెన్నంటుదము రమ్ము. (నిష్క్రమింతురు.)

[అంత నాకాశమార్గమున యుద్ధప్రశంసఁ గావించుకొనుచుఁ
జిత్రవర్ణవిచిత్రరథు లను నిరువురుగంధర్వులు
ప్రవేశింతురు.]

చిత్ర—మిత్రమా! చూచితివా! బాలుఁడగు నభిమన్యుని మీఁది కేగినట్లుగా దుర్యోధనుని గాపాడుటకై వృషసేన, కర్ణ, శల్య, భూరిశ్రవ, కృపాశ్వత్థామాదు లొక్కుమ్మడి యర్జునునిమీఁది కరుగుచున్నారు.

విచి—ఎదిరింపనిమ్ము. ఏమిభయము! మున్నుత్తరగోగ్రహణకాలమం దెదిరించిన వీరులే కదా? అటుచూడు మతఁ డందఱ నన్నివిశిఖంబుల నొప్పించి పాఱఁగొట్టుచున్నవాఁడు.

చిత్ర—మిత్రమా! ఆదెస సైన్యమ్ములు వెల్లువేగుచున్నట్లున్నది. చూడుము.

విచి—నిజము. మిత్రమా! ధర్మనందనుఁడు ధనురాచార్యునిం దాఁకుచున్నాఁడు.

చిత్ర—సఖా! చూచితివా! గురునిచే శరాసనముఁ గోల్పోయినధర్మనందనుఁ డింకొకకోదండమ్ముఁ గైకొని, యొక

శక్తి నాచార్యుని కభిముఖముగా విడిచిపెట్టెను. అయ్యో! ఆచార్యుఁ డేమగునో కదా?

విచి—భయ మేల? ఆచార్యుఁడు సామాన్యుఁడా? ధర్మజప్రయుక్తమ్మగుశక్తిని విఫలమ్ముఁ జేసి, ధర్మనందనునిచేఁ, దనబ్రహ్మాస్త్రమును గోల్పోయి, కోపాకులితమానసుండై గురుండు—

ఉ. కేతువుఁ ద్రుంచి, సారథిని గీటడఁగించి రథమ్ముఁ గూల్చి
నీ, వేతెఱ వేగిరన్ విడువ, నెవ్వరు వచ్చిన నుక్కడంతు,
నా, చేతికిఁ జిక్కితంచుఁ గవిసెన్ గురుఁ డాయమసూను,
నయ్యయో!, కాతరుఁ డైనధర్మసుతుఁ గంటివె? తమ్ముని
తేరు నెక్కెడిన్.

చిత్ర—మిత్రమా! ఈదెసఁ జూచితివా! నకులవికర్ణులును, సహదేవదుర్ముఖులును, సాత్యకివ్యాఘ్రదత్తులును దలపడిరి. సహదేవుఁడు నొచ్చినదుర్ముఖుని వీడి, త్రిగర్తభూపాలునిం దాఁకెను. నకులునిం దాఁకినవికర్ణుఁ డోటకోఁ బాఱిపోయెను. సాత్యకి వ్యాఘ్రదత్తునిం దునిమె. ఆహా! ఖండన మెంతఘోరముగా నున్నది.

విచి—(ఆశ్చర్యముతో) ఆహా! ద్రౌపదీపుత్త్రుల శౌర్యము. (తలపంకించి) సోమదత్తుఁడా వీరిపైఁ దలపడువాఁడు? చిత్రవర్ణా! కనుఁగొంటివా?

ఉ. ఒక్కఁడు గాత్రముల్ మఱియు నొక్కఁడు చాపము, సూ
తుశీర్ష మింకొక్కఁడు, కేతువుం దునిమె నొక్కఁడు, చూ
డఁగఁ జోద్య మయ్యె, నిం కొక్కఁడు వానిశీర్షము రణో
ర్వినిఁ గూల్చెను; మేలు మేలుఁ, బ్రక్కవతోడుతన్
గవిసి మామయుఁ దండ్రులు సంతసింపఁగన్.

చిత్రి:—(మఱియొకవైపుఁ జూచి) అయ్యో! ఈదెసం గనుఁ
గొంటివా?

చ. సరభసుఁడై ఘటోత్కచుఁడు శస్త్రగురుం గవియంగ నే
గుచో, గురునకు నడ్డమై నిలిచి ఘోరశరంబు లలంబసుం
డు సంబరమున వీడ, సాత్యకియు బాసటయై చనుదేర
నాఁపి, భూవరులు తలంకఁ గొట్టె, నొక బాణముచేతను
వాని నుక్కఱై.

అలంబసుండు తనబాణమ్ము లన్నియు ఘటోత్కచునిచేఁ బ్రతిహతం బగుట నవలోకించి, మాయాయుద్ధమ్మునకుం గడంగి, పాండవబలమ్మును జీకాకు నొందింప, ఘటోత్కచుండు గినిసి, వానిని విరథుం జేసెను. అంత నాఘటోత్కచాలంబసు లిరువురును, ముష్టియుద్ధమ్మునకుం దొరఁకొనఁ దుద కలంబసుండు మడిసెను.

విచి—ద్రోణునిచే నొచ్చినసాత్యకిం గని ధర్మనందనుం డెద్దియో తనసైన్యమ్మున కాజ్ఞాపించుచున్నట్లున్నది.

[తెరలో]

మ. కడఁకన్ ద్రోణుఁడు సాత్యకిన్ దునుమఁగాఁ గాలాంతకుం
డో యన, న్వడిఁ దాఁ బోయెడు; నూరకుంట తగవే, వా
రింపరా దొక్కొ? యేగుఁడు వేగమ్మున, మీర లస్త్ర
గురునిన్ ఘోరాహవంబుదుఁ దాఁకుఁడు, రక్షింపుఁడు
సాత్యకిన్, ముదము చేకూరంగ మా కెల్లెడన్.

చిత్రి—నిజము. నిజము. (చూచి) అక్కటా! ఏమి యీ ముదుసలిపాఱుని యుద్రేకము. ఇతనిం దాఁకిన పాండవ బలం బంతయుఁ బటాపంచలై పోవుచున్నది.

[తెరలోఁ గలకలము.]

విచి—(తేఱిపాఱఁ జూచి) అదేమి? ధర్మనందనుం డట్లు తల్లడపడుచున్నాఁడు!

చిత్రి—(ఆలకించి) సందడి చేయకుము. సాత్యకి కేదియో బోధించుచున్నాఁడు.

[తెరలో]

మ. కర మాశ్చర్యము దేవదత్తరవ మాకర్ణింపఁగారాదు నా
కరయం గృష్ణునిపాంచజన్యరవ మేపారంగఁ జొచ్చెం
గటా!, హరి సంగ్రామముఁ జేయఁ గౌరవుల బాహాశక్తి
మైఁ దాఁకెనో, నరుఁ డేమయ్యెనో? చూడఁ బొమ్ము కల
నన్ నామాట కే మిచ్చటన్.

విచి—పాపము! కృప కృతవర్మ శల్యాశ్వత్థామాము లేమి

చేసిరో యని యాతనిమనం బిట్లు తల్లడపడుచున్నది. (తలపంకించి) ఔను! అట్లుండు టబ్బురము! వారుమాత్రము సామాన్యులా?

తే. గీ. శూరు లందఱు రణమున శూలినైన
గెల్వఁ జాలినయట్టిశక్తిం గలారు
ఫల్గునుం డొంటిగాఁ జనె భండనమున
కందుచేఁ దల్లడిల్లె యమాత్మజుండు.

చిత్రి—సఖా! కృష్ణానుజుం డేదియైన ధర్మనందనునకుఁ బ్రత్యుత్తర మిచ్చునో లేక యాతనియాజ్ఞానుసారము వర్తించునో తెలియకుండఁగనే సందడిఁ జేసెద వేల?

[తెరలో]

మహారాజా! ద్రోణునిప్రతినం దలంచి కృష్ణార్జునులు మిమ్ముల వీడకుండు మని నన్ను నియోగింప నిట వచ్చితిని. క్షమింపుఁడు.

విచి—పాపము! ద్రోణునిచే ధర్మనందనుని కేమిమోసము వాటిల్లునో యని యతం డట్లాచరించియున్నాఁడు. (విని) మరల నేదియో పల్కుచున్నాఁడు.

[తెరలో]

సాత్యకీ! నన్నుఁ గాపాడఁ దగుయోధులు పెక్కురు గలరు; కాన నాయందలివాత్సల్యమ్ముచే నర్జునునిసేమ మారయఁ బొమ్ము.

విచి—పాపము! సాత్యకి నిరుత్తరుండై భీముఁ, ధర్మనందన రక్షణకు నియోగించి, కృష్ణార్జునులజాడ నరయుచు మొగ్గరమ్ముదెసఁ బోవుచున్నాఁడు.

చిత్రి—అయ్యా! చూచితివా! సాత్యకి గురునిసెలవుఁ గైకొని కాంభోజసైన్యముఁ జొచ్చెను. ఆహాహా! ఆచార్యునిదయాళుత్వము; అర్జునునినే గాక సాత్యకినిగూడ వీడినాఁడే!

విచి—సఖా! తనబాణవిద్యాకౌశలమ్మునఁ గాంభోజపతిం దెగటార్చి, సుదర్శనజలసంధాదులఁ బెక్కండ్రిం గడప, దుశ్శాసనుం డెదుర్కొని విముఖుండై యాచార్యునొద్ద కరుదేర, నతం డాయువరాజు నేమనియెనో వింటివా?

చ. "కురుపతియాజ్ఞ నొంది సభ ఘోరముగా ద్రుపదాత్మసం
భవన్, బరిభవముం బొనర్చితివి; పాపఫలంబును బొం
దుచుంటి, వి, స్ఫురరభసం బెలర్ప మధుసూదనుతమ్ముఁ
డెదుర్కొనన్ శరో, త్కరమున నొంప కిట్లు చనఁగాఁ
దగునా యువరాజ! వెఱ్ఱివై?

తే. గీ. ద్రోవదిని భంగపుచ్చినదుర్మదాంధు
వక్షమును జించి రక్త మావారితముగఁ
ద్రావెద నటంచుఁ బ్రతిన దాల్చె భీముఁ
డెందు కాసాత్యకి నెదుర్ప డిందు వడెదు?

నీకంతభరమనితోఁచినయెడల రాజుతో యోజించి పాండునం

దనులకు రాజ్యభాగం బిచ్చి కలసి యేలుకొనుఁడు. లేదా? సహాయులతో సాత్యకి నెదుర్కొనుము. అంతియ కాని యీరీతి రణభూమి వీడుట ధర్మము కాదు. పొ” మ్మన దుశ్శాసనుండు నిరుత్తరుఁడై సాత్యకిదెస కరుగుచున్నాఁడు.

చిత్ర—సఖా! ఇటు చూచితివా? ఆచార్యునిరథముపై దృష్టద్యుమ్నుఁడు లంఘించి యాతనిఁదునుమఁ బోవుచున్నాఁడు. అయ్యో! అయ్యో! ఇంకెక్కడిగురుఁడు?

విచి—(తేఱిపాఱఁజూచి) మిత్రమా! తొందరపడెద వేల? ఇప్పుడు చూడుము. గురుండు మూర్ఛదేఱి పార్షదుని నొప్పింప, నతఁడు పలాయితుఁడై నిజస్యందనమున కరుగుచున్నాఁడు. కటకటా! బంధువియోగ మెంతదుస్సహమైనది. వీరకేతు, చిత్రకేతు, చిత్రవర్మ, చిత్రరథులను గురుఁడు చంపుటచేఁ గదా పార్షదుఁ డిట్లు సాహసించుట?

చిత్ర—సఖా! మన మీసమరమే విలోకించుచుంటిమి కాని సాత్యకిచే దుశ్శాసనుఁ డేమయ్యెనో విలోకింపకుంటిమి.

విచి—(మఱియొకవైపునకుఁ దిరిగి) అయ్యో! తమ్మునికిఁ దోడుగా రాజుచేఁ బంపఁబడి, త్రిగర్తసేన సాత్యకియెదుట నిలువక దైన్యము నొంది ద్రోణునిదెస కరుదెంచుచుండెను. దుశ్శాసనుండుమాత్ర మాశైనేయు నెదిరించె. (తేఱిపాఱఁజూచి) సాత్యకి దుశ్శాసను రథాశ్వసూతకేతనమ్ము

లఁ దుత్రించి చంపకుండెనే! దీనికిం గత మేమైయుండునో? (యోజించి) ఔను.

గా. కుంతీమధ్యమపుత్త్రుఁ డొట్టిడియెఁ దాఁ గోపంబు రెట్టింపఁగన్,
బంతం బొప్ప రణాంగణమ్మునను నీవక్షంబుఁ జెండాడి ని,
శ్చింతన్ రక్తముఁ ద్రావువాఁడ ననుచున్ జేఁజిక్కని న్నందుచే,
నంతం బొందఁగఁజేయ మానె నిఁక పోరా పొమ్ము దుశ్శాసనా!

చిత్ర—మేలు మేలు! సాత్యకీ! ధర్మపాశబద్ధుం డగుభీముని ప్రతిజ్ఞాభంగమ్ము కాకుండఁ జేఁజిక్కినశత్రుని వీడిన నీన్యాయ మెంతయు శ్లాఘాపాత్రము.

విచి—మిత్రమా! ఈసమయ మెంతయు మనము జాగరూకతగా నవలోకింపవలసి యున్నది.

చ. ఒకదెసఁ బార్షదుండు కురుయోధుల ధర్మజ భీమ మా
ద్రిపుత్త్రకులసహాయ మంది రణరంగమునన్ దెఱలించు
చుండె; నిం, కొకదెసఁ బార్థకృష్ణులు రణోర్విని శత్రు
లఁ దాఁకుచుండ్రి, సా, త్యకి వడిఁ దాఁకెఁ గౌరవుల దా
రుణభంగి యుగాంతరుద్రుఁడై.

అదియునుగాక గురుండు కౌంతేయబలమ్ముఁ జెండాడుచుండె.

చిత్ర—అయ్యో! కురునాథుఁ డేయుబాణంబుల నఱకుధర్మనందనునిపై నురువడించు నాచార్యుని మార్కొని బృ

హస్తత్రి, దృష్టకేతులు, సమసినతర్వాత నవ్విప్రుండు
ముదుసలియయ్యును బాలభానునిభాతి భాసిల్లుచుఁ జేకి
తానుని విరథుఁ జేసి పాఱఁగొట్టె.

విచి—సఖా! సాత్యకిని బంపినను దనతమ్ముసిక్షేమం బర
యనేరక, ధర్మజుండు పవనపుత్త్రుని బంపుచుండనోపు.
ఆదెసం గనుఁగొమ్ము.

చిత్రి—(చూచి) ఔనౌను. పార్థుని ధర్మజరక్షణకు ని
యోగించి భీముండు కురుకుమారులఁ బెక్కండ్రం గెడపి,
యాచార్యుఁ దాఁకుచుండె (ఆశ్చర్యముతో) అవురా!
ఆచార్యుని వాత్సల్యము. "ఓహో! వాయుకుమారా!
నన్ను గెల్చి కాని మొగ్గరమ్ముఁ జొఱ నశక్యమ్ము. అర్జును
నట్టివీరుఁడే మదాజ్ఞ నొంది లోనికిం జొచ్చె. నీ వెంత?
ఆఁగు మాఁగు" మని నిలువరించెను. (మెప్పుతో) నిజము,
నిజము! ఆచార్యా! నీ వట్టివీరుండవే యగుదువు. కాని—
(అర్థోక్తియందు)

విచి—సహోదరా! ఆచార్యున కావాయునందనుఁ డేమి
ప్రత్యుత్తరం బిచ్చెనో వింటివా?

ఉ. "ఎక్కటికయ్యమందు హరు నేర్తెఱ గెల్చినఫల్గునుండు,
తా, నొక్కనియాజ్ఞ నొందున రణోర్విని, పొందెదుఁగాక,
సైన్య మే, నుక్కడఁగింతుఁ గాచుకొను మోయమలాత్మ!

మహానుభావ! నే, నక్కరణిం బ్రవర్తిలిన నక్కట! నన్
రిపు లేవగింపరే?"

అని వాక్రుచ్చె.

చిత్రి—ఔను! భీమునిపరాక్రమము వెనుదీయునది కాదు.
కాని యీబ్రాహ్మణవీరునిముం దితఁ డెంతవాఁడు?

విచి—సోదరా! అట్లనఁ జెల్లునా! ఎంతెంతబలవంతులకైన,
నొక్కొక్కప్పుడు విపరీతకాలమ్ము రావచ్చును. (చూ
చి) కనుఁగొంటివా భీముని విక్రమము? విరథుండై వే
ఱొకరథం బధిష్ఠించిన గురునికోల్తల కోర్వలేక,

ఉ. స్యందనముం ద్యజించి, గురుశస్త్రములెల్ల సహించి విస్మ
యం, బంది సురల్ నుతింప, రథ మల్లన నెత్తుచు, నొక్క
పెట్ట న, స్పందితుఁడై, బకారి బలవంతముగా విసరన్
గురుండు తా, గందరగోళమైనమది గల్గి రథమ్ము డిగెన్
రయమ్మునన్.

శిష్యుని ఘోరకార్యమ్మున కాచార్యుఁడే సంతసించుచుండెను.

చిత్రి—సహోదరా! గురుని నిర్జించి, సైన్యంబుఁ జొచ్చి వీర
విహారంబు సల్పువాయుపుత్త్రు నెదుర్కొని కర్ణుండు విర
థుం డగుట నవలోకించి, రారాజాచార్యునికడ కేతెంచు
చున్నవాఁ డెందుకో?

విచి—ఎందుల కననేల? మరల గురుని నిందించుటకైయుం
డును. మూర్ఖుఁడు యుక్తాయుక్తమ్ము లెఱుంగఁడు కదా!

మ. గురుఁ డాశ్చర్యముగా రిపుల్ విడుటచేఁ గోపించి దుర్యో
ధనుం, డరయన్నేరక ముందువెన్కలను, నయ్యాచార్యు
నో నాఁడ, నీకరణిన్ రాదొడఁగెం గనుంగొనుమ, లోకం
బాకాలం బొంద నం, గరముం జేయు గురుం డటం చె
ఱుఁగఁడో? కాలమ్ము దాపమ్యెనో ?

చిత్ర—సోదరా! వింటివా దుర్యోధనుని మాటలసొంపు !

చ. "నరు విడఁజెల్లుఁగా శనిలనందను సాత్యకిఁ జూచు చూ
రకే, దురమున నీడు టొప్పగునె?, ద్రోణుఁడు గల్గ కౌ
ఱంత లేదటం చరసితిఁ గాని, యీవిధము న్యాయము పీ
డుదువం చెఱుంగ, నో, గురుఁడ ! మహోపకార మిటు
కోరి యొనర్పఁగ నీకుఁ జెల్లునే?"

విచి—భీముని వీడుటచేతనే ధర్మనందనుని కర్జునుని శుభ
వార్త వినఁబడునట్లు సింహానాదంబుఁ గావింపఁగల్గెను.
లేకున్న నింతఘోరసమర మాచరించుపార్థుఁడు దేవద
త్తంబుఁ బూరించుటకు వీలు లేకయేపోవును. చూచితి
వా, ధర్మనందనుని ముఖవికాసము !

చిత్ర—సోదరా! ఆచార్యుని ప్రత్యుత్తర మాలకించితివా?
"ఓయీ! మూఢదుర్యోధనా! నీవెడమాట లిఁకఁ గట్టి
పెట్టి త్వరగాఁ బోయి, సుస్థిరోత్సాహముతోడ నద్దైన
మున్న కర్ణాదియోధవరులతోఁ గూడి, కవ్వడిమొదలగు
నమ్మువ్వుర నిలువరించి సైంధవుఁ గాపాడుకొనుము. నే

నీ మొగ్గరముఖమ్మున నిల్చి తక్కినవారి నిలువరించెదను.
పొ" మ్మన నిరుత్తరుఁడై పోవు రారాజుమీఁద నాయుధా
మన్యయుత్తమోజులు గవిసి విరథులై, వానిని విరథునిఁ
జేయఁ బాప మాతఁ డాశల్యునరదం బెక్కి పోవు
చున్నాఁడు.

విచి—సఖా ! ఈదెసఁ గనుఁగొనుము. కర్ణుఁడు మరల భీ
మునితోఁ గయ్యమునకుం డీకొనుచున్నాఁడు.

చిత్ర—డీకొననిమ్ము. మన మెఱుఁగనికర్ణుఁడాయేమి? మరల
విరథుండైన కర్ణునిఁ గావ రారాజు దుర్జయునిఁ బురికొ
ల్పుచున్నాఁడు (నిదానించి) పాప మాతఁ డొక్కపెట్టన
నే నేలఁ గూలినాఁడే !

విచి—సోదరా ! మరల భీము నెదుర్కొనినకర్ణునిఁ గావ దు
ర్ముఖు నంప నాతండును గూలెను. (నిరూపించి) ఈసారి
కనుము. రాధేయుఁ డాభీమునిబారి నుండనొల్లక, రథం
బుఁ ద్రోలఁగఁ జేయుచున్నాఁడు.

ఉ. మాధవుపల్కులం దనదుమానసమందునఁ జేర్పఁ డంగ
భూ, నాథుఁడు కల్గియుండఁగ, మురారిసమేతము గాఁగఁ
బాండుభూ, నాథతనూజులన్ గెలువ నాకొకపాటిదిగా
దటంచు, దుర్యోధనుఁ డట్టికర్ణుఁ డనినోడుట కేమి తల
చునో మఱి ?

చిత్ర—తలంచుట కేమున్నది? కాల మనివార్యము కాని కర్ణునిముందు భీముఁ డెంతవాఁడు! ఇంతకుఁ బాండవులకు దైవబలంబు మెండు. కాకున్న నింతమంది కురుకుమారు లొక్కసారిగ నమ్మారుతిచేఁ గూలుదురా?

విచి—(తొందరతో) చూచితివా? అతిరౌద్రోల్లసితమూర్తియై భీముఁ డారాధేయునిరథంబుపైకి లంఘించుచున్నాఁడు.

చిత్ర—(దృష్టి నిగుడించి) అయ్యో! కర్ణుఁ డారథంబున దాఁగియున్నాఁడే! ఇతఁ డుఱుకునప్పటి కాతఁడు పాఱిపోవువానివలె నటించి యుండే దాఁగియున్నాఁడు.

చ. అరదమునందె దాఁగెను దురాత్మకుఁ డంచు నెఱుఁగ
కావృకోదరుఁడు కృపాణిఁ దాల్చి భయదం బగురూప
ముతోడఁ గర్ణునిన్, విరథుని జేసిచేసి పెనువేసట నొందిన
వాఁడు గాన, సం, గరమున వాని నొంచుటకుఁగా నిటు
దాఁటుచునుండె వెఱ్ఱియై.

విచి—(తొందరతో) కటకటా! భీముఁ డాసూతాత్మజుచేతఁ జిక్కినాఁడే! (నిరూపించి ఆశ్చర్యముతో) ఏమి చెపుమా! కర్ణుఁ డీతని విడినాఁడు?

చిత్ర—ఏల యాశ్చర్యము నందుచుంటివి?

శా. కుంతీమధ్యము సూతనందనుఁ డరుక్రోధంబునం బట్టి
యుం, గుంతీవాక్యములం దలంచి మది సంకోచించె,

లేకున్నఁ ద; న్నింతే నొవ్వఁగఁ జేయ వీడునొకో? వీఁ డెం
దుఁగా సధర్మ్ముండు, దు, శ్చింతి న్వాయుకుమారుఁ జంపి తన
నచ్ఛీలమ్ము వోనాడునే?

విచి—(ఆలకించి) ఆఁగు మాఁగుము. కర్ణుఁ డేమనియెనో వింటివా?

చిత్ర—లేదు. ఏమనియెను?

విచి—ఇట్లనియెను.

శా. "వంటం జేయు విరాటుపట్టణము చేవ న్వీడి చేరంగనౌ,
గెంటన్ శక్యమె నన్ను బోటులఁ నని, గేహోన్మద్వఁగా నొ
ప్పునీ, కంకర్ ధీరులు నన్నెదుర్కొనఁగలేకం బోరె,
భీరుండవై, యింటం గూర్చొని వంటఁ జేసికొన కిట్లే తేఱఁ
గా నేటికిన్?

తే. గీ. పొమ్ము సదనమ్మునకుఁ దిండిపోత! సమర
భూమిఁ జేరంగ సిగ్గేది? పొలఁతి కట్టు
నిండుకొల్వున దుశ్శాసనుండు వల్వ
లొల్వఁగాఁ జూచి క్షత్రియుం డూరకొనునె?"

చిత్ర—కటకటా! ఏమి యీసూతాధముని పోటుమాటలు? వినుటకు భరము గాకున్నవే! పాప మాభీముఁడు చిన్నఁబుచ్చుకొని తమ్మునివంక కరుగుచున్నాఁడు.

విచి—సోదరా! కృష్ణార్జును లెందుకో తొందరతో నిటు వచ్చుచున్నారు చూడుము.

చిత్రి—(తేఱిపాఱఁజూచి) అయ్యో! అయ్యో! భూరిశ్రవసుండు సాత్యకినిఁ జంప నుద్యోగించుచున్నాఁడు. ఈదెబ్బతో సాత్యకి బ్రదుకుట దుర్లభము.

విచి—అయ్యా! కృష్ణార్జునులు కాపాడుచుండ సాత్యకి నీభూరిశ్రవసుం డేమిచేయఁగలఁడు? (చేతితోఁ జూపుచు) దృష్టిసారించిచూడు మాకృష్ణుఁ డేదియో పార్థునకుఁ జూపుచున్నాఁడు.

చిత్రి—(చూచి) సహోదరా! నాకు సరిగాఁ గనుపించుట లేదు. దగ్గఱకుఁ బోయి చూతము రమ్ము.

(నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః.

విజయప్రతిజ్ఞ.

పంచమాంకము.

యుద్ధభూమి.

[కృష్ణార్జునులు ప్రవేశింతురు.]

కృష్ణ—(ఆత్రముతోఁ జేచాయఁ జూపుచు) అర్జునా! అల్లదే సాత్యకిం గనుఁగొనుము.

మ. వనమందుం గరినాథుఁ డెల్లెడల దుర్వారోద్ధతిన్ ద్రిగ్గియా, వెనుకన్ నక్రము బాఱిఁ జొచ్చువిధ మాపీనుం డనిన్ సోమదత్తునిపుత్త్రిన్ వడిఁ దాఁకి లోఁగి మిగులన్ దుఃఖమ్మునం డిందె, నాతని సాయం బొనరించి ప్రోవఁదగు వే దాక్షిణ్యముం జూపుచున్.

అర్జునా! తొందరపడుము. భూరిశ్రవసుండు సాత్యకిని గ్రిందఁ బడవైచె. వేగం బొకబాణంబున శత్రువుం దునిమి నీశిష్యుని గాపాడుము.

అర్జు—కృష్ణా! అధర్మమున కెట్లొడిఁగట్టుమనియెదవు?

ఉ. న న్నెదిరింపలేదుగద నందకుమార! రణంబునందు నే
నన్నరనాథు ధర్మవిధి నావలఁ ద్రోయుచు కారణంబు లే
దన్న నెటుల్ వధింతు నిది యాహవధర్మమె? పార్థచి
త్త మీ, వన్నవిధంబుఁ జేయఁ జనదయ్య! క్షమింపఁగ
దయ్యా! మ్రొక్కెదన్.

కృష్ణు—అర్జునా! ఇంతకంటెఁ గారణం బేమికావలయును? ఊరకున్న యెడల నిష్కారణము సాత్యకిం బోఁగొట్టుకొన్నవార మగుదుము కదా?

ఉ. బాగుగనేర్చి తెచ్చటనో పార్థుఁడ యాహవధర్మ మింత
నీ, వీగతి ధర్మపన్నముల నెల్లఁ బఠింపఁగ వేళ లేదె? ఆ
హా! గణుతింపఁ జెల్లు విపదంబుధి మున్గిన శిష్యు దైన్యమున్
వేఁ గృపఁజూపి ప్రోవఁదగు వీరశిఖామణి దైవవంచితున్.

కం. వినుము కృపాళుఁడవై నీ
మనమునఁ గలసందియంబు మానఁగవలయున్
గన ససువుల కాపద గ
ల్గినపుడు నీరీతిఁ దల్పఁ గూడునె పార్థా!

అదియునుంగాక,

శా. నీకున్ శిష్యుఁడు నాకుఁ దమ్ముఁడు యశోనిర్ణిద్రుఁ డంతేని
దా, వీఁకన్ సాయముఁ జేయవచ్చి యిటు దోర్వీర్యంబుచే
శాత్రవా, నీకంబు న్వదలించి తుట్టతుదకున్ నిర్బంధితుం

డయ్యెడున్, నీకున్ న్యాయమె మిన్నకుండు? టిఁక వానిం
బ్రోవఁగాఁ జూడుమా.

అర్జు—కృష్ణా! మిత్రునిచావు చూచుచు నేనుమాత్ర మూరకొనఁ గలనా? ఈమహారథికు లందఱును, నన్నుఁ జుట్టుముట్టియున్నారు. అయినను వీరల నిలువరించి సాత్యకిని గాపాడెదను. నీవు స్వస్థచిత్తుండవై యుండుము.

కృష్ణు—అర్జునా! తొందరపడవలయును. ఇంకను నూరకుండ నేల? శాత్రవుఁడు సాత్యకినిఁ గ్రిందఁ బడవైచి, వామబాహూరంబుల రెండుకాళులఁ ద్రొక్కియుండె.

మ. ఇఁక నాలస్యముఁ జేయుచో శినివరుం డీల్గున్ బృథాపు
త్ర! నీ, వొకబాణమ్మునన్ శత్రు నేయవలె, నయ్యో!
కత్తి పైకెత్తె వాఁ, డకటా! జాగొనరింపకయ్య, త్వర నా
కాహ్లాదముం గూర్చి సాత్యకినిం బ్రోచి యశంబు నంద
రిపువిధ్వంసంబుఁ గావింపుమా!

అర్జు—(బాణప్రయోగము చేయును)

కృష్ణు—(సంతోషముతో) అర్జునా! మంచిపనిఁ జేసితివి. మనసాత్యకి కింక భయంబు లేదు. భూరిశ్రవస్సుచేయి ఖండింపఁబడినది. పార్థా! ని న్నేమనియగ్గింతును; ఇంతటి నోధైర్యంబును, నింతటియస్త్రపాండిత్యంబు నెవ్వారికిఁ గల్గును!

అర్జు—బావా! స్తోత్రపాఠమ్ములచే నన్ను సిగ్గుపఱుపకుము.

ఇదంతయు నీకరుణావిశేషము. (వినుట నభినయించి) భూరిశ్రవసుం డేదియో కినిసి పల్కుచున్నట్లున్నవాఁడు.

[తెరలో]

మ. నిను నే నేయఁగలేను; వేఱొకనితో నిండారుకౌతూహ
లం,బున యుద్ధం బొనరించుచుంటిఁగద; నీ వో మేనలుం
గర్ణ రణా, వని ధర్మంబును వీడి నాకరము నో పార్థుండ!
ఖండింపఁగాఁ, జను నే? నవ్వరె యిట్లొనర్చుటయు నీచం
బంచు సుక్షత్రియుల్ ?

అర్జు—సోమదత్తపుత్త్రా! ఏమి ధర్మోపన్యాస మొనర్చుచుంటివి ?

తే. గీ. అలసియుండిన సాత్యకి నలసుఁడ వయి
చంపఁబూనినధర్మప్రశంస చాలుఁ
దలఁచితే ? సాత్యకిం జంప సులభ మనుచు
నీవల విజయుఁ డాతనిఁ గావనుండ !

కృష్ణు—(తనలో) పాప మాభూరిశ్రవసుఁడు కించ నొందుచున్నాఁడు. తాను గావించినది ధర్మకార్యము కాదనియుఁ బాపాత్ముం డగుసుయోధను నాశ్రయించుటచేఁ దన కిట్టిపాటు గలిగెననియుఁ జింతించు నీతని నూఱడించెదను. (ప్రకాశముగా) ఓయీ! బాహ్లీకపౌత్త్రా! ఊఱడిల్లు మూఱడిల్లుము. అధర్మపక్షమునఁ జేరితి నని విచారింపకుము. నీకుఁ బుణ్యలోకములు గల్గునట్లు వరం బొసంగితిని.

అర్జు—(తొందరతో) సాత్యకీ! ఆఁగు మాఁగుము. అధర్మం బాచరింపకుము. అస్త్రవిసర్జనంబుఁ జేసి యోగనిష్ఠచేఁ బ్రాణంబులు బాయనున్న భూరిశ్రవస్సుకంఠము దునుముట పాడి గాదు.

సాత్య—(ప్రవేశించి)

చ. వరమును గొన్నగర్వమున వక్షముపై ననుఁ ద్రొక్కి
నీతఁ డా,పరిభవము సహింపఁ దగుపాటిది కాదని లోఁ
దలంచి, యీవెరవరిఁ గూల్చితిఁ మది వివేకము వీడితి
తప్పుఁజేసితిఁ, బరుఁడను గాను, గాన ననుఁ బాలన సే
యుము పాండునందనా!

అర్జు—సాత్యకీ! ఎంతపనిఁ జేసితివి. నేను వలదు వల దనుచుండ నీ కింతదుందుడు కేందులకోయి?

సాత్య—(సిగ్గుచేఁ దలవంచి యూరకొనును.)

కృష్ణు—అర్జునా ! గతజలసేతుబంధన మేల? దీనికిఁ బూర్వజన్మగాథ చాలఁ గలదు. దానిని సావకాశంబుగ నీ కెఱింగించెదను. (చేతితోఁ జూపుచు) అదియే దారకుఁడు రథం బాయత్తము చేసికొని నాయాజ్ఞానుసారంబుగా నిటఁ గొని వచ్చుచున్నవాఁడు. అలసిపోయినసాత్యకి శత్రుసులభుఁ డగును గాన, నారథంబుపైఁ బంపెద (సాత్యకివైపుఁ దిరిగి) తమ్ముఁడా! మనదారకుఁడు గొనివచ్చిన రథంబునం దధి

ష్టించి యిఁక నవమానభయంబు వీడి రిపుహర్జయుఁడవు గమ్ము.

సాత్య—చిత్తము. (అని నిష్క్రమించును.)

అర్జు—(వ్రేలితోఁ జూపుచు) మాధవా! చూచితివా! సాత్యకి రథం బధిష్ఠించి, భూరిశ్రవస్సును జంపుటచే గినిసి తన్నెదు రొక్కనుకర్ణు నెట్లుతాఁకుచున్నాఁడో? మన మాతనివిషయమై స్వస్థతఁ జెందవచ్చును.

కృష్ణ—అర్జునా! మన మింకఁ దొందర పడవలయును. (ఆకాశమువంకఁ జూపి) చూడుము. ప్రొద్దెంతయో లేదు.

శా. భానుం డస్తగిరీంద్రసన్నిధికిఁ బోవంజొచ్చె నొక్కింత నీ
పై నాలస్యము సేయరాదు నడు మోపార్థుండ! వేవేగ
మా, భూనాథుండు దలంక సైంధవుదెసం బోవంగ నా;
మధ్యమా,ర్గానం జూచితె? నిల్చె శత్రుధరణీంద్రవ్రాత
మాటంకమై.

కావున, నీయస్త్రవిద్యాపాటవం బంతయు వినియోగింపవలసినకాలం బిదియె; రమ్ము! పోవుదము.

(అని పరిక్రమింతురు.)

కర్ణ—(సంరంభముతోఁ బ్రవేశించి)

చ. నిలు నిలు మోరిపార్థ! ధరణీవరుపంపున సింధుభూపు న
ర్మిలిఁ గోని కావవచ్చితి నరిందము నన్నని గెల్వకుండ నీ
తలమగు నే జయద్రథునిఁ జాఁకఁగ మామకసాయకంబు

వ్రి, క్కలుగ నొనర్చు నీశిరముఁ గాచికొనన్ గమకింపు
మిత్తఱిన్.

అర్జు—ఓరీ! నిర్లజ్జాపౌరుషధౌరేయ! రాధేయ!

మ. మును నీచేసినపుణ్యలేశముననో, మూర్ఖుండ! నీ కాయు
విం, కను నేకోశమునందొ కల్గుటనొ, ముగ్నావించు నాత్ర
త్యయం, బును మోఘుం బొనరింపకుండుటకొ! ని న్నోర్వకా
ర్పకుండ న్విడెన్, శినివర్యుం డటనొక్క సిగ్గు మఱలన్
జేయంగ సంగ్రామమున్.

కర్ణ—ఓరీ! వాచాటా! అంతమాత్రముననే యోడినటు లెంచెదరా!

కం. గెలిచెద రోడుదు రంతనె
బలుల న్నిందింపరాదు, పటుదర్పమువన్
గలన న్నిల్చిన నే నీ
తలఁ దఱుగుట నిక్కవంబు దర్పాంధ! యిఁకన్.

కృష్ణ—ఓయీ! వృథాపౌరుషాభిమానీ! ఇన్నినీతులు నేర్చినవాఁడ వగుటచేత నేకాఁబోలు భీము నెకసక్కెంబులకుం గడంగితివి! (అర్జునునితో) పార్థా! వృథావాగ్వ్యయమేల? పోటరివోలె మాటలాడుటంబట్టియే సుయోధనుం డీతనికి లోఁగి సంగ్రామమునఁ బ్రవర్తించుచున్నాఁడు. వీఁడు మడిసినయెడల నన్నియుఁ జక్కఁబడును.

ఉ. సూతసుతుం బృథాతనయ! శూరులు చోద్యము నంద
బాణసం, పాతమున న్వధింపవలె వమ్మొనరింపకుమయ్య!
కాల మీ, పాతకిఁ జావకుండ జనపాలుని సైంధవుఁ జేర
నేర మ, య్యా! తపనుండుఁ జూడు మపరాంబుధిఁ జే
రఁగఁ బోయెదుర్ సఖా!

అర్జు—చిత్తము. (బాణప్రయోగము నటించును.)

కర్ణు—(నిరాయుధుఁడై నిష్క్రమించును.)

కృష్ణు—(చూచి) అర్జునా! అదె కర్ణుఁడు నిరాయుధుండయ్యె. ఇతని నింతతో వీడుము.

మ. అదిగో చూడుమ! సూకరంబుఁ గనుఁగోనాయెన్ ధ్వజం
బందు న, య్యదియే సింధునృపాలుతే, రదె యతం డా
రాటముంజెంది నె, మ్మది కంపించుచునుండె వేగ మతనిన్
మాయింపఁగాఁ జెల్లు, నీ, యదను న్వీడకుమయ్య! నీకు
నెడ సైన్యం బడ్డమై నిల్చెడిన్.

అర్జు—కేశవా! ఈ బాణ మాతనిఁ దప్పక దునుమాడును.
(బాణమువిడచును.)

[తెరలో]

మ. చదిసె న్సారథి, కేతనంబు వడియెన్, సాహాయ్య మేవం
కలే, క విగు ల్సొరెదెడు సింధురా జయరో! యో కర్ణుండ!
యో ద్రోణ! మీ, ర్గదియుంబోవుఁడు, చూడఁగాఁ దగును

మీ కారుణ్యవిస్తారసం, పద, లేకన్ బాలియించు సింధుని
నృపు నప్పార్థుం డిదే యమ్మునన్.

[అంతఁ గర్ణాశ్వత్థామలు ప్రవేశింతురు.]

అశ్వ—(కోపముతో) అర్జునా! ఆఁగు మాఁగుము. మాతండ్రిగా రథయమిచ్చిన సింధునృపాలుం గడతేర్ప నాకంతమ్మునం బ్రాణమ్ము లుండ, ధర్మయుద్ధమ్మున నీకు సాధ్యమ్ము కాదు. మమ్ముల మాయించినతరువాత సైంధవుని కొట్టుక యత్నింపుము.

అర్జు—(వినిపించుకొనకయే నిర్వేదముతోఁ బెదవివిఱచి) కృష్ణా! నాబాణంబు తప్పక సైంధవుం దునుమాడు నని తలంచితిని గాని, సారథిం దునిమి, కేతనమ్ముఁ గూల్చుటతోడనే సంతృప్తిఁ జెందె. (సూర్యునివైపుఁ జూచి)

శా. గోవుల్వచ్చెడుకాల మయ్యె! నదిగో గోపాల ప్రాద్వంతో
లే, దావంకం గమ గొమ్ము

(అశ్వత్థామాదులఁ జూపి)

వీరలును నా కడ్డంబుగా నచ్చి రే, నేవీఁకన్ వధియింతు
సింధునృపు నే నివ్వారి దాఁటన్ వశా, నీవే దిక్కుఁ గ
ర్యెదో మార్గమున నీ శౌర్యోక్తఁగాఁ బన్నుతా.

కృష్ణు—అర్జునా! అంత నిర్వేదముఁ బొందెద వేలా? ధైర్యము వహింపుము.

(చెవిలో నేదియో చెప్పునట్లు నటించుచుఁ జక్రముతో సూర్యుని గప్పును.)

కర్ణ—(ఎలుఁగెత్తి సంతోషముతో)

శా. వమ్మయ్యెన్ శపథమ్ము పార్థున కహో! భానుండు గ్రుం
కెన్, దమం, బిమ్మై వ్యాప్తిని జెందె; తార లవిగో వీక్షిం
పుఁ డాకాశమం, దెమ్మై వర్తిలినన్ భయం బొకట లేదిం
తేనియున్ సైంధవా!, పొమ్మంచున్ సెల విమ్ము సైన్య
ములకున్ భూపాల! దుర్యోధనా!

కృష్ణ—(జనాంతికముగా) అర్జునా! ఇదే సమయము. జయద్రథుండు స్వేచ్ఛానువర్తియై సంగరమందుఁ దిరుగుచున్నవాఁడు. రమ్మాతనిఁ గడతేర్తువుగాక. (నిష్క్రమింతురు.)

కర్ణ—(తోడియోధులతో) మనము కిరీటియొక్క ప్రతిజ్ఞాభంగమ్మును జెప్పి రారాజును సంతోషపఱుతము రమ్మా. (పరిక్రమించి ముందుఁ జూచి)

తే. గీ. తార లన్నియుఁ గ్రమముగాఁ దరలిపోయె
నఖిలదిక్కులఁ దొలఁగెను నంధకార
మరుణబింబమ్ము పడమర మరలఁ దోఁచె
నచ్చెరువు గల్గె నిప్పుడివన్నియుఁ గన.

అశ్వ—(తొందరతో) కర్ణా! కర్ణ! త్వరపడుము. త్వరపడుము. కృష్ణుఁ డేదియో మోసముచేసి మనల వంచించి యుండనోపు.

తే. గీ. అరుణుఁ డదె గ్రుంకిపోయె నస్తాద్రి ననుచు
సంతసింపుచు నుంటి మా సవ్యసాచి
ప్రతిన నెఱవేఱ మాయగోపాలుఁ డిట్లు
చేసె మోసం బటంచు నెంచెదను మదిని.

(ఎదుటఁజూచి) అయ్యో! ఇఁ కేమున్నది! మోసము నాటిల్లెను. సైంధవుండు కడతేరునట్లున్నది. వేగ మటఁ బోయి కృష్ణార్జునుల వధింతము రమ్మా.

(నిష్క్రమింతురు.)

[అంతఁ గృష్ణుఁడును, సైంధవునిశిరము నంబరమున నాడించుచు నర్జునుండును ప్రవేశింతురు]

అర్జు—కృష్ణా! ఈశిరము నెంతకాల మిట్లాడింపవలయును ?

కృష్ణ—అర్జునా! మున్నొకనాఁడు త్రికాలవేది యగు సైంధవునితండ్రి, తనతనయున కేమఱుపాటున మృత్యువు సంభవింపఁగల దని యెఱింగి "జయద్రథునిశిరం బెవ్వనిచేతుల నుండి భూతలంబునఁ బడునో వానిశీర్షంబు వేయిఖండంబు లగుఁగాక" యని శపించె. అందుమూలమున నిది యారాజర్షి చేతులం బడునట్లు చేయుము. ఇప్పు డాతండు శమంతకపంచకంబునఁ దపం బొనర్చుచు నుండె. అతండు దోసి భూతలంబునకుం ద్రోయఁగలఁడు. దానంజేసి తాఁ ద్రవ్వకొనినగోతియందుఁ దానే కూలును. పాశుపతా

స్త్రంబొండె యీకార్యంబుఁ జేయవలంతి. కావున నట్లొ
నర్పుము.

అర్జు—కృష్ణా! నీదయ గల నా కేదియు లోటు కల్గదు. నీయా
జ్ఞానుసారమే వర్తింతును. (పాశుపతముం దీసి) ఓయస్త్ర
రాజమా!

సీ. ధర్మాత్ముఁడై యొప్పు ధర్మరాజతిశాంతుఁ
డాడిబొంకనియట్టి యనఘుఁడేని
అన్నమాటలకు నే నడుగుదాఁటక, నార్య
సమ్మతుఁడ ననఁగఁ జనెదనేని
అకలంక మహాభక్తి నాపరమేశ్వరు
భవునిఁ బూజించెడువాఁడనేని
అఖిలలోకాతీతమై యొప్పుచుండు నీ
వరయ పశుపతియస్త్రంబవేని

తే. గీ. అంబరపథంబునందు మదాశుగములఁ
దిరుగుచుండెడునట్టి యీశిరము నింక
ధరణిఁబడకుండ సింధుభూధవునితండ్రి
దోసిటం జేర్పఁగదవమ్మ! దోయిలింతు.

(బాణమును విడుచును.)

[తెరలో]

తే. గీ. తపమునఁ జేర్మి నర్ఘ్యప్రదాన మొసరఁ
జేయుచుండ, వృద్ధుం డగు సింధునృపతి

హస్తమునఁబడె శిర మొకఁడంత దోసి
ధరణిఁ బడఁదోసెఁ దోయఁగాఁ దలయుఁ బగిలె.

కృష్ణు—(ఆలకించి) అర్జునా! కృతకృత్యుండ వైతివి. ఇంకేమి
కావలయును. అయిన నిట్లగుఁగాక.

భరతవాక్యము.

ఉ. శాంతి వహించి యుండి జనసమ్మత మానటు గాగ భూ
మిపా, లింతురుగాక, భూవిభులు లేశము నీర్ష్యవహింపఁ
బోక యే, చింతయుఁ జేకునుం గనక శ్రీ దులఁదూగి
ప్రజ లున్నఖమ్ములం గాంతురుగాక ధర్మమును నాలుగు
పాదములన్ జరించుతన్

గద్య. ఇది శ్రీ తంగిరాల జగన్నాథశాస్త్రి విరచిత
మగు విజయప్రతిజ్ఞ యందుఁ
బంచమాంకమును
స ర్వ ము ను
సమాప్తము.

Saraswa...
Acc. No.
Vetapalem.

శుద్ధపత్రిక.

4137

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
14	2	యాలాపమల్	యాలాపము
14	15	కయ్యాబు	కయ్యాంబు
16	8	గురుపుత్రు	గురుపుత్త్రు
24	2	సమీపము	సమీకము
25	12	చుకే	చికే
26	11	పుత్రిశో	పుత్త్రిశో
35	1	పతశు	పతసి
37	12	లరణ్యమ్యు	లరణ్యమ్ము
39	12	తోజ	తోయజ
43	12	పుత్రి	పుత్త్రి
45	15	సాగ	సాంగ
46	3	దేబాత్రితః	దేసాయం
53	12	దేహామ	దేహాము
54	8	మొర్చు	మొనర్చు
54	10	మోగుణ	తమోగుణ
55	1	పర్మ	పద్మ
58	8	శ్రిత	సిత
64	12	హాసనము	హాసము
95	14	గావిపు	గావింపు

4137

4137

END OF
TITLE